ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 01, డిసెంబర్ 2025
16 పేజీలు






మొదటి విడుత192 సర్పంచ్ స్థానాలకు 1142 నామినేషన్లు దాఖలు

3న విత్ డ్రాలు.. అదే రోజు అభ్యర్థుల జాబితా విడుదల

రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

# బుజ్జగింపుల పర్వం మొదలు



2వ పేజీలో...

**ఖమ్మం, ప్రభాతవార్త:** మొదటి విడత గ్రామపంచాయతీ నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఇక బుజ్జగింపుల పర్వం మొదలైంది. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలో మొదటి విడత లో 192 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, వీటికి భారీగా1,142 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వార్డు స్థానాలకు 4,054 నామినేషన్లు దాఖలు చేశారు. కొనిజర్ల మండలంలో 194 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకుదాఖలు కాగా, 632 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. రఘునాధపాలెం మండలంలో 254 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు, 795 వార్డు స్థానాలకు నామినేషన్లు వేశారు. వైరా మండలంలో 254 సర్పంచ్, 440 వార్డు స్థానాలకు, బోనకల్లు మండలంలో 133 సర్పంచ్ స్థానాలకు, 500 వార్డు స్థానాలకు, చింతకాని మండలంలో 161 నామినేషన్లుసర్పంచ్ స్థానాలకు అదేవిధంగా 625 వార్డు స్థానాలకు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.

మధిర మండలంలో 146 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు దాఖలు కాగా, 525 నామినేషన్లు వార్డు స్థానాలకు దాఖలు అయ్యాయి. మండలంలో 146 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు, 536 నామినేషన్లు వాటి స్థానాలకు దాఖలు అయ్యాయి. ఈ 7మండలాలలో మొత్తం గ్రామాలు 192 ఉండగా వీటికి 1142 నామినేషన్లు వచ్చాయి. 4054 నామినేషన్లు వార్డు స్థానాలకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. డిసెంబర్ 3 వరకు విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంది. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ప్రకటించనున్నారు. మొదటి విడతలో జరిగే పోలింగ్ డిసెంబర్ 11న జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించనుండగా అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు. రెండో విడత లో మండలాలలో ఆదివారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైనప్పటికీ ఆదివారం సెలవు దినం కావడంతో అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు అవసరమైన బ్యాంకు లావాదేవీల అంశాల వివరాలు తెలిపేందుకు బ్యాంకులకు సెలవు దినం కావడంతో అభ్యర్థులకు కొంత ఇబ్బంది ఎదురైంది. మూడు రోజుల్లో నామినేషన్ల



16 లో..

సర్పంచ్ అభ్యర్థిత్వంపై విభేదాలు

సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు గిరిజనులకేనా..

పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు ఏది..?

ఏకపక్ష నిర్ణయం పార్టీకి నష్టమే

ప్రచారానికి దూరంగా నేతలు కార్యకర్తలు

పక్కపార్టీ పైపు చూపు

మిశ్రమ ఫలితాలు చవిచూడనున్న హస్తం పార్టీ

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న.. వర్గపోరు

**చర్ల, ( ప్రభాతవార్త )**

గ్రామ పంచాయతీ పోరులో హస్తం పార్టీలో వర్గ విభేదాలు మరోసారి బహిర్గతం అయ్యాయి. సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు ఒక వర్గానికి చెందిన నాయకులు సూచించిన వారికి సీట్లు కేటాయించడంతో మిగిలిన నాయకుల్లో కార్యకర్తల్లో అసహనం కట్టెలు తెంచుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ ఎస్ సిపిఎం పార్టీల నుండి వలస వచ్చిన సీనియర్ కేడర్ నాయకులకు ఎప్పటి నుండో పార్టీనే అంటిపెట్టుకొని పనిచేస్తున్న నాయకుల మద్య సర్పంచ్




2వ పేజీలో...

# దేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై చిరుప్రయత్నం

## "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహనా సదస్సు పాల్గొన్న సింగరేణి సీఎండీ బలరాం

**కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం ఆదివారం న ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎండీ విచ్చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ!!ఎం) ఎం. తిరుమల రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉత్తర్వుల మేరకు మొదటి సరిగా సీఎండీ చేతుల మీదగా సింగరేణి సంస్థలో

## బుజ్జగింపుల పర్వం మొదలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రక్రియ గడువు ముగియనుంది. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులను విత్ డ్రా చేయించేందుకు ఆశావహులు అనేక బుజ్జగింపులు మొదలుపెట్టారు. ఎలాగైనా సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఆశావహులు అనేక ప్రయత్నాలు బుజ్జగింపులు చేస్తున్నారు. భార్య భర్తలతో అదే విధంగా వారి కుటుంబ సభ్యులతో సంప్రదింపులు చేస్తున్నారు. అవసరమైతే డబ్బుతోను ఇతర ప్రలోభాలు పెట్టి నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మొదటి విడతలో ఎన్నికలలో ఎప్పుడు వరకు ఏడు గ్రామాలు ఏకగ్రీవం అయినట్లు తెలుస్తుంది. మధిర మండలంలో మూడు, వైరా మండలంలో నాలుగు గ్రామాలకు సింగిల్ గా నామినేషన్లు రావడంతో దాదాపు ఆ ఏడు గ్రామాలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని సంబంధించిన అధికారిక ప్రకటన ఈనెల 3న వెలువడే అవకాశాలు ఉన్నాయి. విత్ డ్రా ప్రక్రియ ముగిసే నాటికి మరిన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ముగ్గురు మంత్రులు తమ పలుకుబడిని ప్రయోగించి ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుస్తుంది. డిసెంబర్ 3న ఎన్ని గ్రామాలు ఏకగ్రీవం అయితాయో ఆరోజు అభ్యర్థుల జాబితా ప్రకటించే సమయంలో వెల్లడి కానున్నాయి.



## దంతేవాడలో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు

చర్ల,నవంబర్ 30, (ప్రభాతవార్త)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో పోలీసుల ఎదుట 37మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులపై 65లక్షల రివార్డు ఉన్న 27మంది హార్డ్ కోర్ మావోయిస్టులు ఉన్నట్లు తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయం క్రింద 50 వేల రూపాయలు అందజేసారు.ఈ సందర్భంగా బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న పునరావాస విధానానికి ఆకర్షితులై లొంగుపోతున్నట్లు ఆయన తెలిపారు.దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ సిఆర్పీఎఫ్ అధికాధికారుల కృషి వల్లనే మావోయిస్టుల లొంగుబాటుకు మార్గం సుగమం అయినట్లు తెలిపారు.

## దేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై చిరుప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి..)




ప్రారంభించబడినది. మన సింగరేణి సంస్థ నందు పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలకు, సమీప యువతకు "చెమట చుక్కలకు తర్ఫీదు" దేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహనా సదస్సు కార్యక్రమము ను ప్రారంభిస్తున్నామని,"చెమట చుక్కలకు తర్ఫీదు" అనేది సింగరేణి సంస్థ తమ ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువత కోసం ప్రారంభించిన ఒక వినూత్న పథకం. ఈ పథకం దేశం మరియు విదేశాలలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పేరు "చెమట చుక్కల శ్రమ" ను సూచిస్తుంది, ఇది సింగరేణి కార్మికుల శ్రమకు ప్రతిరూపంగా నిలుస్తుందని దీని ముఖ్య లక్ష్యం యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం అని సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు సింగరేణి ప్రాంతంలోని స్థానిక యువత కు, ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల వారికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం 05.01.2025లో ఈ పథకాన్ని ఈ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... నా కార్యక్రమం సంస్థ చైర్మన్ గారి చేతుల మీదుగా సింగరేణిలో మొదటిగా కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం (పర్సనల్) జి.వి కిరణ్ కుమా ర్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ!!ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీని యర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంచు దుప్పటి...

**-దట్టంగా అలుముకుంటున్న పొగమంచు..**

**-శ్వాసకోస వ్యాధులతో అవస్థలు పడుతున్న ప్రజలు**

**-పొగమంచుతో ప్రయాణం.. ప్రాణ సంకటం...**

**-మంచు కారణంగా నత్తనడకన సాగుతున్న ప్రయాణాలు**



ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ప్రతి సంవత్సరం శీతాకాలంలో పొగమంచు కారణంగా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పొగమంచు కారణంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచనలు చేస్తున్నా కానీ ప్రమాదాలు జరుగకుండా నిలుపుదల కావడం లేదు. గత కొన్ని రోజుల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంచు దుప్పటి పొగమంచుతో అలుముకుంటుంది. దట్టంగా పొగమంచు అలుముకోవడంతో అత్యవసరంగా ప్రయాణాలు చేసేవారు నత్తనడకన చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నారు. పొగమంచు తీవ్రత పెరగడంతో పంటలపై చీడపీడలు ఆశించే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొగమంచు కారణంగా పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. పొగమంచుతో కూడిన దుమ్ము, ధూళి కణాలు శ్వాస ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లడం వల్ల ఆస్తమా బాధితులు, పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారు. ఇప్పటికే చిన్నపిల్లలు తీవ్ర దగ్గు, జలుబుతో సతమవుతున్నారు. వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నా కానీ తగ్గుముఖం పట్టడం లేదని తెలుపుతున్నారు.

**-ముంచే మంచుకు కారణం ఏంది..!?**

భూమికి దగ్గరగా గాలిలో ఉన్న నీటి ఆవిరి చల్లగా మారి చిన్న చిన్న నీటి బిందువులుగా మారినప్పుడు పొగమంచు ఏర్పడుతుంది. ఇవి గాలిలో తేలియాడే సూక్ష్మ నీటి బిందువులు. ఉష్ణోగ్రత, తేమ, గాలి నిరంతరత ఈ మూడు కలిసి పొగమంచు ఏర్పడటంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. గాలి వీయని సమయంలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. నదులు, చెరువులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో నీటి ఆవిరా ఎక్కువగా ఉండడం వల్ల పొగమంచు తీవ్రంగా కనిపిస్తుంది.

**-శీతలం ప్రయాణం ఎలా...**

శీతాకాలం వచ్చిందంటే చాలు..అనేక ప్రమాదాలు..ఎన్నో మరణాలు,,మరెన్నో దుర్ఘటనలు చూస్తూనే ఉంటాం. ఉదయం, సాయంత్రం ప్రయాణాలను శీతాకాలంలో నిషేధించడం అత్యుత్తమ మార్గం. పొగమంచు కమ్మినా ప్రయాణం తప్పనిసరి అనిపించిందా..మన కుటుంబం కోసం..మన కోసం అనేక జాగ్రత్తలు పాటించి తీరాల్సిందే. పొగమంచులో సురక్షితంగా ప్రయాణించడానికి వాహనదారులు తప్పక పాటించాల్సిన నిబంధనలను ట్రాఫిక్ నిపుణులు, పోలీస్ శాఖ అనేక సూచనలు చేశారు. పొగమంచులో ప్రయాణించేటప్పుడు ప్రమాదాలను నివారించిడానికి వేగం తగ్గించడం అత్యంత ముఖ్యం. గంటకు 40కిలో మీటర్ల వేగానికి మించి డ్రైవ్ చేయకూడదు. ఈనియమం పాటించడం వలన బ్రేకులు వేయడానికి అవసరమైన దూరం తగ్గి, ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు. లైట్ల వినియోగం విషయానికొస్తే ఖచ్చితంగా లో బీమ్ లైట్లను మాత్రమే ఉపయోగించాలి. హై-బీమ్ లైట్లు మంచు కాంతిని వెనక్కి పంపడం వలన దృశ్యత మరింత తగ్గుతుంది. వాహనానికి ఫాగ్‌లైట్లు(పసుపు రంగు లైట్లు) ఉంటే, వాటిని తప్పక వాడాలి. ఫాగ్‌లైట్లు రోడ్డును మరింత స్పష్టంగా చూపుతాయి. ఇతర వాహనాలతో దూరం పాటించడం తప్పనిసరి. సాధారణ దూరం కంటే రెట్టింపు దూరం ఉండడం వలన ఆకస్మాత్తుగా బ్రేక్ వేయాల్సి వచ్చినా సులభంగా నియంత్రించవచ్చు. మంచు దట్టంగా ఉన్నప్పుడు ఓవర్‌టేక్ ప్రయాణాలు ఎంతమాత్రం చేయకూడదు. ఇది ప్రాణాలకే ప్రమాదం. మన వాహనం ఆచూకీ ఇతరులకు తెలియజేయడానికి ప్రతి 30–40 సెకన్లకు ఒకసారి నెమ్మదిగా హరన్ ఇవ్వడం మంచిది. అలాగే వాహనం నెమ్మదిగా కదులుతున్నప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో హజార్డ్ లైట్లను(నాలుగు ఇండికేటర్లు) ఉపయోగించి వెనుక వస్తున్న వారికి సంకేతం ఇచ్చి జాగ్రత్త పడాలి.

**-అప్రమత్తతే కాపాడుతుంది..**

వీలైనంత వరకు వింటర్ ప్రయాణాలు నిలిపి వేసుకోవాలని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. ప్రయాణం తప్పనిసరి అయినప్పుడు ప్రతి వ్యక్తికి వేగం మీద స్వయం నియంత్రణ ఉండాలని, రహదారి మలుపుల వద్ద మరింత వేగం తగ్గించి సిగ్నల్ లైట్స్ వినియోగించాలని చెబుతున్నారు. జిల్లాలో రహదారి ప్రయాణం భద్రంగా జరిగేందుకు పోలీస్ శాఖ కూడా అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు.



# టేకులపల్లిలో భారీగా గంజాయి పట్టివేత

## రూ. 99.83 లక్షల విలువైన 200 కిలోలు స్వాధీనం

## అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్

ఇల్లందు, నవంబర్ 30, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో పోలీసులు శనివారం సాయంత్రం భారీ ఎత్తున గంజాయిని పట్టుకున్నారు. మార్కెట్లో రూ. 99 లక్షల 83 వేల విలువ గల సుమారు 200 కిలోల (199.673 కేజీలు) గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్‌ను టేకులపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వెల్లడించిన వివరాల ప్రకారం... టేకులపల్లి మండలంలోని సాయన్నపేట క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం 4:13 గంటల సమయంలో టేకులపల్లి పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక మారుతి కారు (ఏపీ 31 డీప 4554)ను అడ్డుకుని తనిఖీ చేయగా, కారు డిక్కీలో, మధ్య సీట్లలో దాచి ఉంచిన 100 గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. ఆంధ్రఒడిస్సా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి రాజస్థాన్‌కు తరలిస్తుండగా, రాజస్థాన్‌కు చెందిన లాల్ సింగ్ చౌహాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన



గంజాయి మొత్తం బరువు 199.673 కేజీలు ఉంటుందని, దీని విలువ దాదాపు రూ. 99,83,000 అని డీఎస్పీ తెలిపారు. నిందితుడు లాల్ సింగ్ చౌహాన్‌పై గతంలో కూడా మూడు కేసులు ఉన్నాయని, అతనిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ చంద్రభాను వివరించారు. విలేకరుల సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడ్ ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నా బిడ్డకు సాయం చేసి ప్రాణం పోయండి

## ప్రాణాయామంతో కొట్టుమిట్టాడుతున్న కుమార్తెను కాపాడాలని తల్లి వేడుకోలు

తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త తన కుమార్తె ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తే నిండు ప్రాణాన్ని కాపాడుకోవచ్చని ఒ తల్లి వేడుకోంటోంది. వివరాల ప్రకారం... తల్లాడకు చెందిన కుసుమరాజు లక్ష్మి తన కుమార్తెకు వివాహమైంది. ఇటీవల ఆమె ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడు తోంది. గుండె, మెదడుకు మధ్యలో



ప్రమాదకరమైన రక్తగడ్డ ఉందని, అది రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుందని, దీంతో ఆమె ప్రాణానికి ప్రమాదం ఉందని డాక్టర్లు చెప్పారని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై వైద్యాన్ని అందిస్తున్నారని, కళ్యాణికి నిరంతరం వెంటిలేటర్ సపోర్ట్, ఐరిస్క్ రక్త గడ్డలను కరిగించే ట్రీట్మెంట్ అవసరం ఉందని డాక్టర్లు తెలిపారని చెప్పింది. సుమారు రూ. 10 లక్షలు ఖర్చు అవుతుందని, ఇప్పటి వరకు తాము కొంత అప్పులు తీసుకొచ్చి, బిడ్డను కాపాడుకున్నామని, ప్రస్తుతం తమ దగ్గర ఆర్థిక పరిస్థితి బాగా లేదని తెలిపారు. దాతలు ముందుకొచ్చి నా బిడ్డను ఆదుకోవాలని వేడుకుంటుంది. ప్రాణాప్రాయంతో కొట్టుమిట్టాడు తున్న నా బిడ్డను స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఆదుకోవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# సాంబశివరావు మృతి తీరని లోటు

## సాంబశివరావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త: యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు,ఆదివాసి ఉద్యమ నేత ముక్తి సాంబశివరావు గుండెపోటుతో మృతి చెందటం కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రజలకు తీరనిలోటని ఇల్లందు నియో జకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,కామేపల్లి సొసైటీ అధ్యక్షు లు పుచ్చకాయల వీరభద్రం,కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ నాయకు లు షేక్ భత్తే మహమ్మద్,తోటకూరి శివ య్య అన్నారు.మండల కేంద్రమైన కామేప ల్లి లో ఆదివారం నిర్వహించిన



ముక్తి సాంబశివరావు సంతాప సభలో వారు పాల్గొని ప్రసంగించారు.సాంబశివరావు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సాంబశివరావు కుటుంబా నికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. సాంబశివరావు సేవలు చాటి చెబుతూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనై ఎమ్మెల్యే కనకయ్య,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి ఒక దశలో కంటతడి పెట్టారు.తొలుత సాంబశివరావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాం బాబు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ దమ్మాలపాటి సత్యనారాయణ,జిల్లా నాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, మద్దిని నరసింహారావు,అరెమ్ రవి, అజ్మీర రవి, అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్,దొడ్డిగర్ల సుందరం,భూక్య సుమ న్,గండు సాగర్, మాజీ ఎంపీపీ జె. లక్ష్మణ్ నాయక్,అంతోటి అప్పయ్య, దుగ్గి కృష్ణ, బి.శ్రీను, ఎన్ని రాకేష్, భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య,కొమ్మినేని భద్ర య్య, గ్రామస్తులు, జర్నలిస్టులు, రాజకీయ పక్షాల నాయకులు, ఆదివాసి సంఘాల నేతలు తదితరులు భారీగా పాల్గొని సాంబశివరావుకు నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.

# ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లిలో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆవరణలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా నిర్వహిస్తున్న నిత్య అల్పాహార పంపిణీ కార్యక్రమం 797వ రోజు కొనసాగింది. మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా పెద్దపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని సతీష్ గౌడ్ సహకారంతో 160 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ప్రెసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రటరీ మీసాల సత్యనారాయణ, మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు మట్ట రాంరెడ్డి,



క్యాదశి రాంచందర్, ఆరెపల్లి కుమారస్వామి, కందుకూరి ప్రభాకర్, దుబాసి కుమార్, మామిడాల విజయ భాస్కర్, బూసనవేన రమేష్ గౌడ్, బొంకూరి కైలాసం, బోడకుంట సంతోష్, కొండి సతీష్, వైద తిరుపతి, పిట్టల రవి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధ తట్టుకోలేక కకౌలు రైతు ఆత్మహత్య

### హాస్పిటల్లో చికిత్స పొందుతూ వీరన్న మృతి

నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:



అప్పులు బాధ తట్టుకోలేక కౌ. కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖమ్మం లోని ఒక హాస్పటల్ నందు ఆదివారం సదరు కౌలు రైతు బానోతు వీరన్న చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇందుకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన బాణోత్ వీరన్న (27) అనే కౌలు రైతు వ్యవసాయం లో నష్టాలు తట్టుకోలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. శంకరగిరితండా తో పాటు, ముదిగొండ మండలం లోని మాధాపురం తదితర గ్రామాలలో 10 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. అందినకాడికల్లా అప్పులు తెచ్చి పత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేశాడు. కాలం కలిసిరాక, దిగుబడులు లేక, వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. దాదాపు రూ.15 లక్షల వరకు అప్పులయ్యాయి. దీంతో శనివారం ఓ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి సెల్ఫీ వీడియోను తీసుకున్నారు. ఈ సందర్భంగా సదరు రైతు మాట్లాడారు. వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. ధరలు లేక ఇబ్బందులు పడ్డాను, నష్టాలను పూడ్చలేనంతగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి, సబ్సీడీలు ఇవ్వాలి, కౌలు రైతులు కౌలు కట్టలేని వారిని రైతులు కూడ ఆదుకోవాలి అంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్నా వారు గమనించి వెంటనే ఖమ్మం తరలించారు. అయితే, సదరు కౌలు రైతు బానోతు వీరన్న హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదనతో బోరున విలపిస్తున్నారు.

## తల్లాడ సర్పంచ్ టిడిపి అభ్యర్థిగా రామయ్య

తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త తల్లాడ పట్టణానికి చెందిన కొమ్మినేని రామయ్య తెలుగుదేశం పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల



పరిశీలకులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో టిడిపి మండల కమిటి నిర్ణయించింది. తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ ఎన్నికలలో ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కేతినేని హరీష్, టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, మాజీ ఎంఎంపి వైస్ ఛైర్మన్ దూపాటి భద్రరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు మొక్క కృష్ణార్జున్, టిడిపి నాయకులు నారపోగు ప్రసాద్, కొమ్మినేని సత్యనారాయణ, గుంటుపల్లి మహేష్, తుమ్మలపల్లి రామారావు, పమ్మి వెంకట చారి, చల్లా నాగయ్య తదితరులున్నారు.

## కామేపల్లి లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం

### తొలి రోజు సర్పంచ్ స్థానానికి 10, వార్డు స్థానాలకు 12 నామినేషన్లు దాఖలు

కామేపల్లి,నవంబర్ 30 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో ఆదివారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు సర్పంచి స్థానానికి 10 నామినే షన్లు దాఖలు అయ్యాయి.బర్లగూడెం, గరిడేపల్లి, గోవింద్రాల,జగన్నాథ్ తండా, పొన్నెకల్లు,పింజర మడుగు పంచాయతీ లలో సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి.అదే విధంగా వార్డు స్థానాలకు 12 నామినేషన్లను దాఖలు చేశారు.బర్లగూడెం, గరిడేపల్లి, గోవింద్రా ల, జగన్నాథ్ తండా, సాతాని గూడెం, కొమ్మినేపల్లి పంచాయితీలలో వార్డు స్థానా లకు నామినేషన్ దాఖలు కావడం జరిగింది.

# విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలు

**-భద్రాచలం విద్యార్థిని సిద్ధ ఊర్వికకు ప్రథమ బహుమతి**



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో (శిశు స్థాయి) భద్రాచలం తరపున పాల్గొన్న బాలిక సిద్ధ ఊర్వికి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా బాలిక సాధించిన విజయాన్ని విశ్వ హిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ కార్యకర్తలు అభినందించారు. "సిద్ధ ఊర్వికి ఈ గొప్ప విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమని, భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేసి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. విజయాన్ని సాధించిన సిద్ధ ఊర్వికకు, ఆమెను ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీరామచంద్రమూర్తికి వీహెచ్‌పీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు కూడా సిద్ధ ఊర్వికి ఇలాంటి విజయాలు సాధించాలని, వేదాలను, ధర్మాన్ని నిలబెట్టే విధంగా ఉన్నతంగా ఎదగాలని విశ్వ హిందూ పరిషత్ ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తాటిపాముల తిరుపతిరావు, ప్రఖండ కార్యదర్శి కొమ్మరాజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# హాస్టర్ విద్యార్థుల వనభోజన కార్యక్రమం విజయవంతం




భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

సాంఘిక సంక్షేమ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కళాశాల బాలికల వసతి గృహం భద్రాచలం సంక్షేమ అధికారి స్వరాజ్యం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వనభోజన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎటపాకలో నక్క వెంకన్న మైధిలి వనంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య, కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వరాజ్యం మాట్లాడుతూ.. పిల్లలు చదువుతోపాటుగా, ఆటపాటల్లోనూ ,సాంస్కృతి కార్యక్రమాలోనూ,ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అందిపుచ్చుకొని, అభివృద్ధి చెందాలని కొనియాడారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమంలో, ఆటల్లో , పాటల్లో విజయం సాధించిన విద్యార్థులకు ,కళాశాల సంక్షేమ అధికారిని బహుమతి ప్రధానోత్సవం చేశారు.

# విద్యతో పాటు శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

**-ఈ బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం,ప్రభాతవార్త :






గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిరోజు నేర్పించే విద్యతో పాటు వారికి వివిధ కళలు మరియు విజ్ఞానానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారించేలా చేసి వారి విద్యాభివృద్ధితో పాటు మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి జీవితంలో అత్యున్నత స్థానంలో ఉండేలా తీర్చిదిద్దవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం సాయంత్రం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు, పిడి, పిఈటి లకు తొమ్మిది రోజులుగా జరుగుతున్న కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 15 రోజులుగా జరుగుతున్న శిక్షణలు తీసుకున్న గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులతో మరియు డీఆర్పీలతో ఆయన ప్రత్యేక సమావేశమైనారు. గిరిజన సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న విద్యావిధానాన్ని గిరిజన వ్యవస్థలో విద్యను ఏ విధంగా పాటిష్ఠ పరచాలని వలు అంశాల పైన కులంకషంగా చర్చించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు ఎంతగానో పరిపుష్టిగా వారి యొక్క విద్యాసామర్థ్యాల నైపుణ్యాన్ని పెంచుకోవడానికి అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచుకోవడానికి తరగతి గదిలో చక్కటి నైపుణ్యంతో బోధన చేయుటకు ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే సైన్స్ పట్ల విద్యార్థుల యొక్క వైఖరి మారాలని, గణితం పట్ల భయం పోవాలన్న ఉపాధ్యాయులు తగు శిక్షణ తీసుకున్నట్లయితే విద్యార్థులకు చక్కటి మెలకువలు రావడంతో పాటు వారు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సైన్స్ ల్యాబ్లు మెరుగుపరచుకోవడానికి వాళ్లకు కావాల్సిన సదుపాయాలు అన్నిటిని సమకూర్చి మెటీరియల్ త్వరలో అందజేస్తానని, అలాగే సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు చక్కటి బోధన చేసినట్లయితే విద్యార్థులు తమ యొక్క కెరియర్లో చక్కటి మార్గాన్ని ఎంచుకోవడం జరుగుతుందని, గ్రూప్ వన్, గ్రూప్ టు తదితర సివిల్స్ వంటిపైన వారు ఆసక్తి చూపి ఉన్నత స్థానాలను అధిరోహించుకోవడానికి వారికి సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల యొక్క పనితీరు ఎంతో అవసరం అవుతుందని, విద్యార్థులు ఎప్పటికప్పుడు బట్టీ పట్టే విధానాన్ని కాకుండా స్వతహాగా ఆలోచించే విధానంతో ఏ విధంగా బోధన చేయొచ్చు అని దానిపైన వారికి మార్గ నిర్దేశం చేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులలో దాగి ఉన్న బోధన నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ శిక్షణలు ఉపయోగపడతాయని అన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎంతవరకు అయినా ఖర్చు చేయడానికి వెనకాడ మని వారి యొక్క ఉన్నత కోసం తాను నిరంతరం వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏ సి ఎం ఓ రమేష్, ఎస్ సి ఆర్ పి మోతీలాల్, డిఆర్పీలు మరియు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :





స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల కొరకు ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసింది. సర్పంచ్ అభ్యర్థిత్వం కొరకు 11 నామినేషన్లు దాఖలవ్వగా, 20 వార్డులకు గాను 98 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ తరుణంలో ఆదివారం ఎన్నికల అధికారులు నామినేషన్ల పరిశీలన కార్యక్రమం చేపట్టగా... 11 సర్పంచ్ నామినేషన్లలో 8 నామినేషన్లను అంగీకరించగా, 98 వార్డు మెంబర్ నామినేషన్లలో 91 నామినేషన్లను అంగీకరించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.




# భద్రాద్రి వాసికి దక్కిన అరుదైన గౌరవం

**- హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ధరణి ఫౌండేషన్**




భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ సామాజిక సేవలు చేస్తూ పేదల ఆప్యాయత అనురాగాలు, మన్ననలు పొందుతున్న ధరణి ఫౌండేషన్‌కు అరుదైన గౌరవం లభించింది. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఐడియల్ అవార్డు ప్రధానోత్సవం కు ధరణి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కనగాల చైతన్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో బిర్లా ఆడిటోరియం నందు జరిగిన ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌లు హాజరై అవార్డును చైతన్యకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ ప్రముఖులు, ఏజెన్సీ ప్రజలకు చైతన్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దుమ్ముగూడెంలో 12 నామినేషన్‌లు తిరస్కరణ

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ఘట్టం ముగిసింది. దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు 153 మంది అభ్యర్థులు నామినేషన్లను సమర్పించారు. అలాగే 324 వార్డులకు గాను 648 మంది నామినేషన్లను దాఖలు చేశారు. ఇదిలా ఉండగా .. ఆదివారం నామినేషన్ల పరిశీలనలో బాగంగా వార్డులకు నామినేషన్‌లు వేసిన 12 మంది నామినేషన్లకు అధికారులు తిరస్కరించారు. పెద్దనల్లబెల్లిలో 6వ వార్డు, చిన్ననల్లబెల్లిలో 7వ వార్డు, పాతబారేడుబాకలో 2వ వార్డు, బి.కొత్తగూడెంలో 8వ వార్డు, రామచంద్రునిపేటలో 6వ వార్డు, లచ్చిగూడెంలో మూడవ వార్డులకు, నామినేషన్‌లు వేసిన వివిధ అభ్యర్థులను, వివిధ కారణాల వల్ల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు.

# భద్రాచలం టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

టీఎస్‌యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం భద్రాచలం నందు టీఎస్ యుటిఎఫ్ 12వ మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు బి.మురళీమోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శిగా పి.ఎస్.వి.ప్రసాద్ బాబు, మండల అధ్యక్షులుగా కొమరం శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక్కోగా, మండల ఉపాధ్యక్షులుగా కే.ఎం.కరుణ్ కుమార్, కే.పుష్పలత, మండల కోశాధికారిగా ఎస్.ఆశాలత, మండల కార్యదర్శులుగా బి బాలాజీ, బి.నాగలక్ష్మి, జే.జనార్ధన్, టి.పూజిత,డి .అపర్ణ తదితరులు ఎన్నికయ్యారు. అదేవిధంగా కుటుంబ సంక్షేమ నిధి మండల కన్వీనర్‌గా కే.సైదులు, మండల మహిళా కార్యదర్శిగా టి.సునీతలు

# కోర్టు మెట్లు ఎక్కనున్న భద్రాచలం పంచాయతీ?

- భద్రాచలం పంచాయతీ ఎన్నికలపై ఉత్కం వాయిదానా..?
- రద్దు చేసే అవకాశమా...?
- అభ్యర్థి తప్పు చేస్తే... అధికారి కళ్ళు మూసుకున్న వైనం...?
- ప్రత్యర్థి అభియోగంతో ఘటన వెలుగులోకి...
- నేడు కలెక్టర్‌ను కలవనున్న బిజెపి కూటమి
- కలెక్టర్ అభ్యర్థిత్వానికి అంగీకరిస్తే ప్రత్యర్థులు ధర్నా చేసే అవకాశం
- నేడు వచ్చే స్పందనపై వెయ్యి కళ్ళతో ఎదురుచూపులు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:

లేకలేక జరుగుతున్న పంచాయితీ ఎన్నికలపై సవాలక్ష సందేహాలు నెలకొంటున్నాయి. మొన్నటి వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ముగియగా నిన్న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సాగగా భద్రాచలం వద్ద తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. వివరాలలోకి వెళితే... సర్పంచ్ అభ్యర్థిత్వానికై వివిధ రకాల పార్టీలు కూటమిగా ఏర్పడి నామినేషన్లను దాఖలు చేయగా ఆదివారం సమకూరిన నామినేషన్ల ను ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఈ తరుణంలో బిజెపి కూటమి తరపున అభ్యర్థి వేసిన నామినేషన్ పై బిఆర్ఎస్ కూటమి నాయకులు అభియోగం మోపారు. బిఆర్ఎస్ కూటమి అభియోగానికి బిజెపి కూటమి అభ్యర్థి నామినేషన్ ను అధికారులు అటు అంగీకరించకుండా... ఇటు రద్దు చేయకుండా సందిగ్ధంలో పెట్టారు. దీంతో నామినేషన్ కేంద్రం వద్ద కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ కూటమినేతలు మాట్లాడుతూ... నామినేషన్ పత్రాలలో సరైన జవాబులు ఇవ్వకుండా, సరైన చోట్ల సంతకాలు పెట్టకుండా నామినేషన్ దాఖలు చేస్తే ఎలా స్వీకరించారని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. దీంతో ఎటు తేయాలని అధికారులు బిఆర్ఎస్ పార్టీ నామినేషన్ను సందిగ్ధంలో పెట్టగా... కోపోద్రిక్తులు అయినా బిజెపి కూటమి నేతలు నామినేషన్ లో ఏమైనా తప్పులు ఉంటే ఆ క్షణమే సరిచూసి చెప్పాలని, చివరి నిమిషం వరకు ఏం చేశారని అధికారులను నిలదీసినట్లు సమాచారం. దీంతో అధికారులు... బిజెపి కూటమి అభ్యర్థి నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న హెల్ప్ డెస్క్ ను ఆశ్రయించకుండా... తన ఆస్తి వివరాలపై అక్షరాలలో రాయకుండా కేవలం టిక్ గుర్తులు మాత్రమే పెట్టారని... నేరుగా నామినేషన్ను దాఖలు చేశారని, నాడు జరిగింది నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కార్యక్రమం కావున అంతగా గమనించలేదని అధికారులు జవాబు ఇచ్చినట్లు వినికిడి. దీంతో బీజేపీ కూటమి అభ్యర్థి నేడు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు సమాచారం. ఒకవేళ కలెక్టర్ బిజెపి అభ్యర్థి అభ్యర్థిత్వానికి అంగీకరిస్తే బిఆర్ఎస్ కూటమినేతలు ధర్నా చేసే అవకాశం ఉందని వినికిడి. నామినేషన్ పత్రంలో ఇష్టం వచ్చినట్లు సమాధానం ఇచ్చి, సరైన సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్న వ్యక్తికి అభ్యర్థిత్వం ఎలా ఖరారు చేస్తారో చూస్తామంటూ బిఆర్ఎస్ కూటమి నేతలు శపథం చేసినట్లు తెలుస్తుంది. ఇదే కనుక జరిగితే బిజెపి కూటమి అభ్యర్థి కోర్టు మెట్లు ఎక్కి తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తన సన్నిహితులతో చెప్పినట్లు తెలుస్తుంది. ఇటువంటి యుద్ధ వాతావరణ దృశ్య భద్రాచలంలో పంచాయతీ ఎన్నికలు ఈసారైనా జరుగుతాయా...? వాయిదా పడతాయా...? లేదా రద్దు అవుతాయా...? అనే సందిగ్ధంలో భద్రాచలం ప్రజలు పడ్డారు. కాగా నేడు ఎటువంటి స్పందన వస్తుందోనని వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## మణుగూరులో నామినేషన్ల పరిశీలన

- మణుగూరు ఎంపీవో పి.వెంకటేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 30:

మణుగూరు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పరిశీలన అనంతరం 65 సర్పంచ్ లకు, 409 వార్డు మెంబర్ల స్థానాలకు అభ్యర్థుల నామినేషన్ల వచ్చి నట్లు మణుగూరు ఎంపీవో పి. వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. మండలంలో 14 గ్రామపంచాయతీలు 132 వార్డులు ఉండగా సర్పంచ్ ల స్థానాలకు 65మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 409మంది అభ్యర్థుల నామినేషన్లు ఉన్నాయన్నారు. మండలంలోని బుగ్గ 3, దమ్మక్కపేటలో3 గుట్టమల్లారం5, ఇప్పల సింగారం3, కట్టు మల్లారం3, కూనవరం7, లంక మల్లారం3 ముత్యాలమ్మ నగర్4, పగిడేరు6, రామానుజవరం5 సమితి సింగారం7 సాంబాయిగూడెం5 తిర్లాపురం7తోగ్గూడెం4చొప్పున 65మంది సర్పంచ్ ల స్థానాలకు అభ్యర్థులు, మండలంలోని బుగ్గ 11, దమ్మక్కపేటలో25 గుట్టమల్లారం19, ఇప్పల సింగారం20, కట్టు మల్లారం17, కూనవరం53, లంక మల్లారం19 ముత్యాలమ్మ నగర్28, పగిడేరు24, రామానుజవరం55, సమితి సింగారం56, సాంబాయిగూడెం 27 తిర్లాపురం37,తోగ్గూడెం18చొప్పున నామినేషన్లు 409 మంది వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ వచ్చి నట్లు ఆయన తెలిపారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పి వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ సత్య శారద

నల్లబెల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపేట, రుద్రగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు.జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో నేటి నుండి ప్రారంభమైనందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ,నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని,విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి,తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడిఓ శుభ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ముగిసేవరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, నవంబరు 30 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025నేపథ్యంలో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దుచేయనున్నట్లు, సమస్యల దరఖాస్తులు అందించేందుకు ప్రజలు కలెక్టరేట్‌కు రావద్దని ఈసందర్భంగా ప్రకటన ద్వారా కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, దరకాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## వివాహ మహోత్సవలో పాల్గొన్న ఆరూరి

నవంబర్30(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ లో మడికొండ గ్రామానికి చెందిన తాడూరి,హేమలత,మోహన్ కూతురు,అఖిల,దిలీప్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించిన ఆరూరి రమేష్

## ముగిసిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు..

- విన్నర్‌గా డబల్యూసిఎల్, రన్నర్‌గా సింగరేణి జట్టు...
- పాల్గొన్న సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్

కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:





సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు గత 3 రోజులపాటు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ఆదివారం ముగిసాయి. ముఖ్య అతిధి గా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... 202526 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 8 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థలు క్రీడకారులను ఎంతగానో పోత్సహిస్తూ దేశ వ్యాప్తముగా ఆటల పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢం గా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన డబల్యూసిఎల్, సింగరేణి మరియు ఎస్ఈసిఎల్ క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ పోటీలలో డబల్యూసిఎల్ విజేతగా నిలువగా, సింగరేణి సంస్థ టీం మొదటి రన్నర్ గా, ఎస్ఈసింఎల్ రెండవ రన్నర్ గా నిలిచిన టీంలకు సీఎండీ ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పొరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీ ని గెలవాలని కోరారు. బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని అవనతం చేసి, కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు. జనరల్ మేనేజర్ శ్రీ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ బిఈసి జాయింట్ సెక్రటరీ రాజ గోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం ( ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్ పిసి, ఈ ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు, తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన





కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావులు పర్యవేక్షించినారు.

## వచ్చేనెల 4న చండీహోమం...

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో "చండీహోమం" గురువారం రోజున జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను, చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేద సంకల్పం చేసి హోమం చేయబడును హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కందువాసు ధరించి, అడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.




# హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

## అమృత హాస్పిటల్స్ సహకారం

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం గట్టుమల్ల సమీపంలో ఉన్న క్రాంతి నగర్ అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ , పిల్లలకు డ్రాయింగ్ బుక్స్ స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవకు చిరునామాగా అమృత హాస్పిటల్ నిలిచింది . చలికాలం దృష్ట గుర్తించి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉండే గిరిజనులు ఇబ్బందులకు గురి కాకూడదనే ఉద్దేశంతో వాడు చలికి తట్టుకొని ఉండేందుకు కావాల్సి న దుప్పట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామం పరిధిలోని క్రాంతినగర్ అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, స్నాక్స్ అందించడం జరిగింది. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో అడవిలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలుసుకున్న హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ సహాయ సహకారాలతో అక్కడ నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, స్నాక్స్ భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ, రాహుల్, ఫౌండేషన్ సభ్యులు మోనిష్, మనీష్, సిద్దు, లెంటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గిరిజనులకు అన్యాయం చేసేందుకు కుట్ర

## ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 30:**

రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గిరిజన అభ్యర్థులు మాత్రమే అర్హులని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు గిరిజనేతరులు కొందరు గిరిజనులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారని లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు రాజేష్ నాయక్ ఆరోపించారు. జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో ఎల్ హెచ్ పి ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి లకావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక సర్పంచ్ ఎన్నికలకు గిరిజనులు మాత్రమే అర్హులని, కానీ గిరిజనేతరులు కొందరు తమ రాజకీయ లబ్దికోసం జూలూరుపాడు గ్రామ పంచాయతీ



ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు గిరిజన హక్కులను కాలరాయడానికి చేస్తున్న కుట్రలో భాగమేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చట్టరీత్యా జూలూరుపాడు ఎన్నికలను గిరిజన అభ్యర్దులతోనే జరపాలని రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గిరిజన సంఘం నాయకుడు హలావత్ రఘు నాయక్, గోర్ బంజారా నాయకులు రాందాస్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, బంజారా సంఘం హరినాయక్, జీవన్ నాయక్, మాజీ సర్పంచ్ రాంజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, వంశీ నాయక్, లక్ష్మణ్ నాయక్, జీవన్ నాయక్, గంగులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొత్తికోయలకు రగ్గులు పంపిణి...

**పాల్వంచ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:** హైదరాబాద్ బటర్ఫ్లై



చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సామాజిక కార్యకర్త రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయగట్టు, చిరుతా నుపాడు గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన 70 కుటుంబాల మహిళలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నీలేష్ ఇండియన్ హాజరై, గ్రామ మహిళలకు రగ్గులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజన ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు, గ్రామస్తులు, యువజనులు తదితరులుపాల్గొన్నారు.



# కలిసొచ్చే పార్టీలతో సిపిఐ పార్టీ ఎన్నికల్లో పోటీ

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబరు 30:**

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ కలిసొచ్చే పార్టీలతో పొత్తులతో ఎన్నికల బరిలో నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు బెజవాడ సీతయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కలిసొచ్చే పార్టీలతో సిపిఐ పొత్తులు కొనసాగించి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టుల పాత్ర చాలా ప్రధానమని కమ్యూనిస్టు నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. జూలూరుపాడు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో



కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఎల్లంకి మధు, వెంకటేశ్వర్లు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గుండెపిన్ని మధు, తూము కోటయ్య,వల్లమల సామేలు, గార్లపాటి వీరభద్రం పాలెపు ప్రభాకర్, భూక్య శంకర్, ఉదారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## జూలూరుపాడు సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మీ

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



ఎన్నికల నియమాలను ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రావికంపాడు, చంద్రుగొండ, దామరచర్ల, లోని నామినేషన్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు



నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే వ్యక్తులు వెంట ఇద్దరిని మాత్రమే అనుమతించాలన్నారు. అలాగే నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లోపు ఎవరు ఉండరాదు అన్నారు. ఎన్నికల నియమాలని ఎవరు ఉల్లంఘించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడండి


**ఇంజనీరింగ్, శానిటేషన్ నిర్వహణ పై సమీక్షా సమావేశం**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**



వరంగల్ సిటీ నవంబర్ 30 ప్రభాతవార్త

నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. నీటి సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడడంతో పాటు ఏఈలు వారికి కేటాయించిన డివిజన్ లలో ఏర్పడుతున్న లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరంలో దెబ్బతిన్న వీధి దీపాల స్థానంలో కొత్తవాటిని ఏర్పరిచి చీకట్లో లేకుండా చూడాలని అన్నారు. శానిటేషన్ నిర్వహణలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్ లలో ఖచ్చితంగా ప్రతి గడప నుండి తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోకు అందించేలా చూడాలని చెత్త అందివ్వని గృహాలను గుర్తించి అవగాహన కలిగించాలని అన్నారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు సతీష్ రవి కిరణ్ సారంగం ఏఈ లు తదితరులు పాల్గొన్నారు




## గీసుగొండ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

గీసు గొండ నవంబర్ 30 ప్రభాతవార్త.



గీసుగొండ మండలములోని మంచనగిరి గ్రామానికి చెందిన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కార్యకర్త "ఇల్లందుల గౌతమిబాబు " బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు" బూర్గుల యుగేందర్ "గారి ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది.గౌతమి కి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి సగౌరవంగ పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ లీలితి" దేళి. పగడాల కాళీ ప్రసాద్ రావు "గారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పసునూటి అనిల్ బొల్లం సుమన్ పక్కిడే నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడి వర్ధంతి

భీమదేవరపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త:



పీవీ స్వగ్రామంలో సిపిఐ నాయకుడి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున పీవీ స్వగ్రామ వంగరలో సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో సిపిఐ నాయకుడు మంచాలరవి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సిపిఐజాతీయ కౌన్సిల్ మెంబర్ చాడ వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఎవరో మాట్లాడుతూ మంచాల తిరుపతి విద్యార్థి దశ లోనే సిపిఐ పార్టీలో కీలక నేతగా ఉండి అంచలంచెలుగా ఎదిగి జిల్లా స్థాయి పదవులను నిర్వహించి ప్రజలకు అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేసే వారిని కొనియాడారు. మంచాల తిరుపతి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల సిపిఐ నాయకురాలు మంచాల రమాదేవి, రాష్ట్ర సమితిమెంబర్ ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి, రమేష్, రాళ్ల తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్‌ను సందర్శించిన ఎంపీడీవో

పర్వతగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త



అన్నారం షరీఫ్ క్లస్టర్ లో నామినేషన్ పరిశీలన జరుగుతుండగా ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ క్లస్టర్ నీ సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిలు వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## స్క్రూటీనీని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

పర్వతగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం నిర్వహించిన స్క్రుటీని కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవి వడ్లకొండ క్లస్టర్‌లో స్క్రూటీని కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మండలంలోని ఆరు క్లస్టర్లలో నామినేషన్ స్క్రూటీని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్,తహసిల్దార్ వెంకటస్వామి,ఎంపీ ఓ శేషు సంబంధిత ఆర్‌వోలు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్న త్రీ స్టార్.. తమ్ముడు వసూళ్ల స్టార్

**అన్నకు తలనొప్పిగా మారుతున్న సోదరుడు**

**తమ్ముని వేషాలతో బేజార్ అవుతున్న అన్న**


వరంగల్ క్రైం నవంబర్ 30 ప్రభాతవార్త

అన్న పోలీసు శాఖలో మచ్చ లేని అధికారిగా ఏ స్టేషన్ లో పని చేసినా తన విధులకి వంద శాతం న్యాయం చేసే అధికారిగా పేరు సంపాదించుకున్నాడు. ఆయన పేరు చెప్పుకొని తమ్ముడు చేసే దందాలపై మండల వాసులు చీదరించుకుంటున్నారు. ఆయన చెప్పింది చేయకుంటే అడిగినంత ఇవ్వకుంటే పట్టిస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అతని పేరు వింటే స్థానిక అధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఓ మండలానికి చెందిన సీఐ స్థాయి పోలీస్ అధికారి మరో జిల్లాలో పనిచేస్తున్నాడు. అదే మండలంలో నివాసముంటున్న ఆ పోలీస్ అధికారి తమ్ముడు నిత్యం ఏదో విషయంలో తలదూర్చుతూ అన్నకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నాడు. మట్టి వ్యాపారం చేసుకునే వారి వద్దకు వెళ్లి నేను చెప్పిన రేటుకే మట్టి పోయాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏ పార్టీ నుండి ఎంత తీసుకున్నా నాకు ఎదురు మాట్లాడవద్దని సదరు వ్యక్తులను భయభ్రాంతులకి గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. కాసులు ఇవ్వకుంటే అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు డబ్బులు ఇస్తే ఎవరూ అక్కడికి రారని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు తవ్వుకోవచ్చని హామీ ఇస్తుంటాడని భాధితులు చెబుతున్నారు. ఇటీవల ఓ ట్రాక్టర్లో కర్రను తరలిస్తుండగా పోలీసులకు సమాచారం ఇవ్వగా అది మా పరిధిలోకి రాదని, పారెస్టు అధికారులకు చెప్పాలని సలహా ఇచిన్నట్లు సమాచారం. చివరి ట్రాక్టర్ యజమానికి కాళ్ల బేరానికి వచ్చి పోలీస్ తమ్ముడికి కొంత ముట్టజెప్పి అక్కడి నుంచి వెళ్లాడు. ఎక్కడికి వెళ్లినా మా అన్న సీఐ అంటూ పరిచయం చేసుకుంటూ అతని ప్రణాళికను మొదలు పెడుతుంటాడు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఏ పంచాయితీ అయినా తన వద్దకు వస్తే పరిష్కారం దొరుకుతుందని స్టేషన్ కు వెళ్లే అవసరం లేదని చెప్పుకొని తిరుగుతుంటాడు. ఇదే విషయం పై స్థానిక అధికారులు కు సైతం తలనొప్పిగా మారిందని తెలుస్తోంది.కొందరు కింది స్థాయి అధికారులు ఇతని తో మేము పడలేక పోతున్నామని పలువురి ముందు వాపోయాడంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమ్ముడి అగడాల ను అరికట్టి మండల ప్రజలకి విముక్తి కల్పించి అతని పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నివాళులర్పించిన పలువురు నాయకులు

భీమదేవరపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త:

మాణిక్య పూర్ గ్రామంలో బుర్ర భరతుడు రాజయ్య చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆదివారం రోజున బుర్ర రాజయ్య దశదినకర్మ కార్యక్రమానికి పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డిహాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోనాయకులు మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,ఆదరి శ్రీనివాస్, దార్నా శ్రీనివాస్, మాచర్ల కుమారస్వామి, గన్ను శ్రీనివాస,డబ్బు శంకర్, మాచర్ల సదానందం, డాక్టర్ యదలాపురం తిరుపతి, బుర్ర రాజయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అశ్రునయనాల మధ్య ఆర్ఎస్ఎస్ నేత రేవా కోటేశ్వరరావు అంత్యక్రియలు

**ఘనంగా నివాళులు అర్పించిన ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు**

వరంగల్ సిటీ నవంబర్ 30 ప్రభాతవార్త

వయోభారంతో ఆర్ఎస్ఎస్ నేత రేవా కోటేశ్వరరావు (92) వరంగల్ డాక్టర్స్ కాలనీలో శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఆదివారం వరంగల్ సికేఎం కళాశాల సమీపంలోని హిందూ స్మశాన వాటికలో స్వయం సేవకులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి ఆయన అంత్యక్రియలలో పాల్గొనడానికి ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బర్ల సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాచం రమేష్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, వనవాసి కళ్యాణ పరిషత్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు కొరిగింజ రామచంద్రయ్య, భారతీయ కిసాన్ సంగ్ దక్షి ణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి దోనూరి రాము, సేవా భారతి ఎక్కా చంద్రశేఖర్, జాగృతి వారపత్రిక సహసంపాదకులు దుర్గారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత వ్యవస్థా ప్రముఖ్ గంటా తిరుమల్, క్షేత్ర ప్రచారక్ ప్రముఖ్ గొట్టిముక్కల భాస్కర్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యకారిణి సభ్యులు టి ఎస్ ఆర్. మూర్తి, నవయుగ భారతి ప్రాంత సహ సంయోజకులు రాంపల్లి మల్లికార్జున్, ప్రాంత సేవా ప్రముఖ్ గాజుల శివశంకర్, సంస్కృతి ఫౌండేషన్ సంయోజక్ కొంపర్ల రామ్మూర్తి, ప్రాంత శారీరక్ ప్రముఖ్ బాధరేని మధు, ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ సంఘ చాలక్ ప్రొఫెసర్ చిలకమారి సంజీవ, విభాగ కార్యవాహ ప్రొఫెసర్ గద్దె రమేష్, వరంగల్ మహానగర్ ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ డాక్టర్ బందెల మోహన్ రావు, బిజెపి నాయకులు ఎం .ధర్మారావు, టి. రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, సీతారాం నాయక్, బాకం హరిశంకర్, రాష్ట్ర సేవికా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ అరుణ, శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాక రాజమౌళి రేవా కోటేశ్వరరావు భౌతిక కాయాన్ని దర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# గోదావరి జలాలను ప్రతి ఎకరాకు చేరవేసే దిశగా అడుగులు..

## అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి...
## చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేయాలి...
## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమగ్ర అభివృద్ధి...
## సీఎం పర్యటన ఏర్పాట్ల సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:**

డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంలో, ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. తరువాత యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన ˊస్కూల్ ఆఫ్ మైన్స్ అనుభవాన్ని గుర్తుచేస్తూ, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి వివరించారు. ˊఖనిజ సంపదలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, పదేళ్లు భారత ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రివర్గం , అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు. పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుదుత్పత్తి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అలాగే కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం 420 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు.



సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు , సింగం భూపాలం, అశ్వారావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వారావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయని చెప్పారు. కొత్తగూడెం-ఇల్లందు-హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం-మణుగూరు- ఏటూరునాగారం -చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు . ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట-రాజమహేంద్రవరం-నాగపూర్-అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం-భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్లు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్‌కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని, బాధ్యతల అప్పగింపును మంత్రి కి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో అరుదైన సర్జరీలు...
## మొదటిసారిగా ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీలు

**కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:**

కొత్తగూడెం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో మొదటిసారిగా ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీలు జరిగాయి... భద్రాచలం కు చెందిన 26వ సంవత్సరాల ఎన్. ఠాగూర్ మరియు కొత్తగూడెం కి చెందిన వివాహిత మహిళ 35 సంవత్సరాల టి.స్రవంతి వేరువేరు సందర్భాలలో తమ కుడి మోకాలికి దెబ్బ తగిలి వైద్యం కొరకు కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ డాక్టర్లను సంప్రదించినారు. వారు తగిన వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు పేషెంట్లకు ఏ సి ఎల్ లిగమెంట్ పూర్తిగా దెబ్బతినిందని నిర్ధారించారు వారికి నవంబర్ ఒకటో తారీకు ఆర్థోపెడిక్ వైద్య బృందం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ నరసింహారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్, అనస్తటిస్ట్ డాక్టర్ రమేష్,స్టాఫ్ నర్స్ రాజేష్ మరియు వేద బృందం అధునాతన ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీ (ఆల్ ఇన్సైడ్ టెక్నిక్) ద్వారా ఏసీఎల్ లిగమెంటు



శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినారు. ఇద్దరు పేషెంట్లు పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా నడవడం ప్రారంభించారు. ఇలాంటి అధునాతన శస్త్ర చికిత్సలు కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ లో నిర్వహించడానికి తమ పూర్తి సహకారం అందించిన కలెక్టర్ జితేష్ పాటిల్ కి, సూపరిండెంట్ ఎం రాధా మోహన్, ప్రిన్సిపల్ ఎం శ్రీహరి రావు కు వైద్య బృందం తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపినారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# డీసీసీ అధ్యక్షులను కలిసిన టివిపిఎస్ సభ్యులు

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోట దేవి ప్రసన్నని ఆదివ్నార తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘ (టివిపిఎస్) సభ్యులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా టీవీపీఎస్ వ్యవస్థాకులు సతీష్ గుండపునేని మాట్లాడుతూ... కొత్తగూడెం రాజీవ్ పార్కు సమీపంలో అసంపూర్తిగా ఉన్న దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ని సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు కేటాయించిన వాటాను కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు దివ్యాంగులకు మొదటి స్థానం కల్పించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన వసతులు సక్రమంగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టివిపిఎస్ నూతన అధ్యక్షులు మేడి ప్రవీణ్ కుమార్, సభ్యులు ఖాదర్ బాబ, నయీమ్, కళా బాబు రెడ్డి, కాటి నాగేశ్వరరావు, ఎస్కె కాసిం, గోవర్ధన్, చాంద్ పాషా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఖాళీల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

**కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ (టి ఎస్ గ్రేడ్ డి), జూనియర్ ఇన్స్పెక్టర్ (టి ఎస్ గ్రేడ్ డి) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ (టి ఎస్ గ్రేడ్ డి) ఖ10ఖ ఖాళీ కు గాను అర్హులయిన ఖ28ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ27ఖఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఇన్స్పెక్టర్ (టి ఎస్ గ్రేడ్ డి) ˊ12 ఖాళీలకు గాను అర్హులయిన ఖ15ఖ మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ఖ14 ఖ మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు, హెచ్‌ఓడి( విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు . పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో ఇంచార్జ్ జిఎం ( పర్సనల్) వెల్ఫేర్ , సిఎస్ ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్, విజిలెన్స్ ఆఫీసర్లు ఎండి .గౌసుద్దీన్, బి. సమ్మయ్య , సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహం దుప్పట్ల పంపిణీ

**ఖమ్మం అర్బన్, నవంబర్ 30(ప్రభాతవార్త)**

ఖమ్మం ఆనంద నిలయంలో నూకారపు సాయి తేజ్ చౌదరి ప్రథమ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఆనంద నిలయంలో నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతుల కుమారుడు సాయి తేజ్ జ్ఞాపకార్థం తల్లి తండ్రులు నూకారపు కోటేశ్వరరావు, వాణి చేతులమీదుగా విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో



బండి మనోజ్ కుమార్, కోపూరి నాగమణి, సాహితీ, హెచ్ డబ్ల్యు ఓ జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## అగ్రకుల ఆధిపత్యం వల్ల నక్సలిజం పుట్టింది

### ఐక్యంగా ఉంటేనే అనుకున్నది సాధించగలం

### మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్, జస్టిస్ ఈశ్వరయ్య

**ఖమ్మం నవంబర్ 30 ప్రభాతవార్త:**

మన ఓటు మనం వేసుకోవడం ద్వారా మన రాజ్యం తెచ్చుకోవచ్చుని, అగ్రకుల ఆధిపత్యం వల్ల నక్సలిజం పుట్టిందని మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ , జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు.ఖమ్మంలోని ఎఫ్ సి ఐ గోడం సమీపంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భాసభ నిర్వహించడం జరిగింది . ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ , జస్టిస్ ఈశ్వరయ్య , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా విశారదన్ మహారాజ్ , తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్ లు పాల్గొని మాట్లాడారు . ఓసిల్లో పేదరికం 4 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు . కావున చట్టసభలో మన వాళ్ళు ఉంటే మనకు న్యాయం జరిగిందని అన్నారు . భారత రాజ్యాంగం వల్ల బీసీ ఎస్సీ ఎస్టీ ల బానిస



బతుకుల నుంచి విముక్తి కలిగిందని అన్నారు .బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ద్వారా ఖమ్మం రాజకీయ స్వరూపాన్ని మారుస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ఉపాధ్యాయుల రాష్ట్ర బాధ్యులు సుంకర శ్రీనివాస్ , సంగమేశ్వర్ , బీసీ హక్కుల సాధన సమితి బాధ్యులు తాటి వెంకటేశ్వర్లు , సంపత్ , బండి నాగేశ్వర రావు , శివన్ , ముత్యాలరావు , రాంబాబు , బాంబ్ షేప్ అధ్యక్షురాలు విజయ కుమారి , మేకల సుగుణ రావు , ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు బానోతు బద్రునాయక్ , బాంబ్ షేప్ ఖమ్మం నుండి సోమల నాయక్ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## సమకాలీన సామాజిక సంక్లిష్టతే ద్రావిడ మహా సముద్రం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 30 ప్రభాతవార్త:**



సమకాలీన సామాజిక సంక్లిష్టతే గూండ్ల వెంకటనారాయణ రాసిన కవితా సంపుటి ద్రావిడ మహాసముద్రం నిండా కనబడుతుందని ప్రముఖ సాహిత్య విమర్శకులు గుంటూరు లక్షీ ్మ నర్సయ్య అన్నారు.ఆదివారంనాడు స్థానిక న్యూ ఇరా స్కూల్ ఆడిటోరియంలో రక్షి ందా సాహిత్య బృందం ఆధ్వర్యంలో కవి శివారెడ్డి స్ఫూర్తి పురస్కారం 2025 పురస్కారాన్ని కవి గూండ్ల వెంకటనారాయణ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య వక్తగా పాల్గొని గూండ్ల సాహిత్య ధృక్పథాన్ని విశ్లేషించారు.విప్లవ సామ్యవాదం, కులరహిత సమాజం కోసం పరితపించడం కనిపిస్తుందన్నారు. ప్రముఖ కవి అనిల్ డాని మాట్లాడుతూ గూండ్ల కవిత్వంలో ఆదివాసీ ల మనుగడ ప్రకృతి విధ్వంసం మానవ అస్తిత్వ వెతుకులాట కనోపిస్తుందన్నారు. కార్యక్రమానికి ప్రముఖ కవి విమర్శకులు కేంద్ర సాహిత్య అకాడమీ గౌరవ సలహాదారులు ప్రసేన్ అధ్యక్షత వహించగా , ప్రముఖ కవి విమర్శకులు సీతారాం, రవిమారుత్, ధరణికోట రమేష్ కుమార్, కపిల రాంకుమార్, ముచ్చట్లు మిత్రులు, ఇబ్రహీం నిర్గుణ్, సాహితీ మిత్రులు, అవార్డు గ్రహీత గూండ్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## వీనుల విందుగా సినీ సంగీతోత్సవం

### ఘంటసాలకు ఘనంగా స్వర నీరాజనం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 30 ప్రభాతవార్త:**



మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం ఘంటసాల దేవీప్రియ సారధ్యంలోని పద్మశ్రీ ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీతోత్సవం ఘనంగా జరిగింది.సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ సౌజన్యంతో రవీంద్రఫణి పర్యవేక్షణలో ఆలపించిన అలనాటి ఆ పాత మధురాలతో ఆ అమర గాయకునికి గాయకులు స్వరాంజలి సమర్పించారు.తొలుత ఘంటసాల చిత్రపటానికి అతిథులు జల్లా



లక్ష్మీనారాయణ,సెలువోజు చంద్రమౌళి,సామా నరేష్,వీవీ రెడ్డి, గిరిజాదేవి,విద్యాసాగర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. దేవీప్రియ భగవద్గీత శ్లోకాలను సంగీత ప్రియులను అలరించారు.ప్రముఖ గాయకులు ఎస్వీ రమణ,వంజా మాలతి,పున్నయ్య, నాగస్వర్ణశ్రీ, శ్రీదేవి, రమేష్, గణపతిరాజు, స్నేహ, లక్ష్మీనారాయణ,శకుంతల,పావని,శేఖర్ బాబు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను అలరించాయి. పగలు గాన లహరి పేరిట ఇరవై మంది గాయకులు 60 పాటలు ఆలపించి శ్రోతలకు వీనుల విందు కలిగించారు. దేవీప్రియ ను గాన కళా ప్రవీణ బిరుదుతో ఆధ్యాత్మిక గురువు సెలువోజు చంద్రమౌళి ఘనంగా సత్కరించారు. గాయకులతోపాటు రచయిత పంజా ఐలయ్య సత్కారం అందుకున్నారు.

## ప్రజలకు మరింత చేరువవుతున్న ఖమ్మం కార్పొరేషన్

### ఈస్టన్ జోనల్ ఆఫీస్ రేపు ప్రారంభం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 30:**

ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజాసేవలను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రతి ఇంటికి చేరువ చేసే వైపు మరో కీలక అడుగు వేస్తోంది. ఈ క్రమంలో మమతా రోడ్‌లో నిర్మించిన ఈస్టన్ జోనల్ ఆఫీస్ రేపు ప్రజలకు అందుబాటులోకి రానుంది.నగరంలోని తూర్పు మండలాల ప్రజలు ఇప్పటివరకు దూరంగా ఉన్న ప్రధాన కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని మున్సిపల్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం, పన్నుల చెల్లింపు, శానిటేషన్–ఇంజినీరింగ్–రెవెన్యూ సంబంధిత అంశాలు ఇకపై కొత్త జోనల్ ఆఫీస్ ద్వారానే త్వరితగతిన అందుబాటులోకి రానున్నాయి.ప్రజల శ్రేయస్సు కోసం సేవలు కేంద్రీకరణ చేస్తూ, సులభతరం చేస్తూ ఖమ్మం కార్పొరేషన్ తీసుకున్న ఈ నిర్ణయం నగరవాసుల నుండి ప్రశంసలు అందుకుంటోంది. ప్రతి జోన్‌కు ప్రత్యేక వసతులు, సిబ్బంది ఏర్పాటు చేసి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కార్పొరేషన్ చర్యలు తీసుకుంది.నూతన ఈస్టన్ జోనల్ ఆఫీస్ ప్రారంభంతో ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజలకు చేరువలో మంచి పాలన లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## బి.సి సంఘం జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా ధనలక్ష్మి

**ఖమ్మం నవంబర్ 30, ప్రభాతవార్త:**

ఆర్.కృష్ణయ్య బి.సి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలుగా కొరివి ధనలక్షి ్మ ఎన్నికైన సందర్భంగా ఖమ్మం బిఆర్ఎస్ భవన్ లో జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాలువాలు,పుష్ప గుచ్చాలుతో ఘనంగా సన్మానించి ధనలక్షి ్మకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ విన్నర్ మాటేటి కిరణ్,ప్రైవేట్ ఉద్యోగుల యూనియన్ మహిళా నాయకురాలు పోతురాజు రమాదేవి,మరియా కుమారి ,కళాకారులు పమ్మి రవి,ఉద్యమకారులు నాగులమీర,మంచికంటి నరేష్,గాజుల రవి,గొట్టిముక్కల శ్రీను,మల్లేష్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఆనంతుల లక్ష్మీనారాయణ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కూలి లైన్ లో ఉన్న గాన ఖెమిస్ట్ భవన్ లో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి పసునూతి వెంకటేశ్వర్లు ప్రకటించారు. జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అద్యక్షుడిగా అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దూలం నటరాజ్, అసోసియేట్ అధ్యక్షునిగా గొట్టిముక్కల మహేందర్, కోశాధికారిగా పుట్ట లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా బేతి రమేష్, కొండి పద్మజ, కొండ సర్వేశ్వర రావు, వేముల మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బాతాల వెంకటేశ్వర్లు, పెంటి సురేష్ కుమార్, దాసరి సమ్మయ్య, పొరండ్ల శ్రీనివాస రావు, ఆర్గనైజేశనల్ సెక్రెటరీ గా పసునూతి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రేటరీలు గా వన్నాల విద్యాసాగర్, మెర్గు ఉమా శంకర్, లలిత లక్ష్మీ, పబ్లిసిటీ సెక్రేటరి గా దిగిదారి రాము కార్యవర్గ సభ్యులుగా బీంగి గోపాల్, పాశికంటి గాయత్రి లు ఏకగ్రీవంగా ఎన్నిక



అయినట్లు ఎన్నికల అధికారి పసునూతి వెంకటేశ్వర్లు ప్రకటించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భావంగా వ్యవసాయ మంత్రి , జిల్లా కాలెక్టర్ నుండి ఉత్తమ జిల్లా అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న గొట్టిముక్కల మహేందర్, ఉత్తమ ఉద్యోఊగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఆనంతుల లక్ష్మీనారాయణ, బేతాళ వెంకటేశ్వర్లు, దిగిదారీ రాము లను నూతన సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు, చిప్ప వెంకట రమణ, పుట్ట శంకరయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 30:



ఉద్యోగ ఉపాధ్యాయులకు పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మణుగూరులో మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ 12 వ మహాసభ ను మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కే మీరాహుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగ టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు సంబంధించిన అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా ఉపాధ్యాయుల ను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును ఉద్దేశించి మాత్రమే ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా ఐదు సంవత్సరాలు సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులు అందరూ తాము సర్వీస్ లో కొనసాగాలంటే మరియు ప్రమోషన్ పొందాలంటే ఉపాధ్యాయులు తప్పక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పాస్ కావాలని నిబంధన విధించడం సరి కాదన్నారు. వెంటనే విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులు టెట్ నుండి గ్రహించాలని కోరారు, అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని మెరుగైన పిఆర్సి ని వెంటనే ప్రకటించాలన్నారు. తొలుత మండల మహాసభలో సంవత్సర కాలంగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. అనంతరం మండల శాఖకు సంబంధించి ఎన్నిక జరగా... ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ సభ్యులు బి. రాజు, అబ్జర్వర్లుగా జిల్లా కార్యదర్శులు బి. రాము, పాషా వ్యవహరించారు మండల నూతన కమిటీ ఎన్ని మణుగూరు మండల టీ ఏస్ యూటీఎఫ్ అధ్యక్షులుగా బి. ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా పి. త్రినాథ్ , ఉపాధ్యక్షులుగా ఎస్ కే. మీరాహుస్సేన్, టీ. విజయలక్ష్మి , కోశాధికారి వి. కృష్ణమూర్తి , కార్యదర్శులుగా పి. నాగేశ్వరావుగారు, కె. నరసింహారావు , కె. పద్మ , హాసన్ , ఆడిటర్ గాకుమారస్వామి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఈ.పి ఫిట్టర్ ఎలక్ట్రీషియన్‌లకు పదోన్నతులు కల్పించాలి

### కొత్తగూడెం కార్పొరేట్ ఏజియం(పర్సనల్) ఐ.ఆర్.కు టి బీజీకేఎస్ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 30:



ఈపీ పిట్టర్ ఎలక్ట్రీషియన్ లకు పదోన్నతి కలిపించాలని, పదోన్నతి కల్పనలో మణుగూరు ఏరియా కు చెందిన ఈ.పి ఫిట్టర్, ఈ పి ఎలక్ట్రీషియన్ ల న్యాయమైన సమస్య పై కార్పొరేట్ యాజమాన్యం స్పందించి తగు న్యాయం చేయాలని కోరుతూ కొత్తగూడెం కార్పొరేట్ ఏ జి యం (పర్సనల్) ఐ ఆర్ వింగ్ కె అజయ్ కుమార్ కు ఆదివారం మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 డిశంబర్ మాసంలో "కెరీర్ గ్రోత్ స్కీమ్" కింద యాజమాన్యం తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఒప్పందం కుదుర్చుకుందని ఆ ఒప్పందం ఆధారంగా ఏరియాలో ఖాళీగా ఉన్న ఈ.పి ఫిట్టర్, ఈ పి ఎలక్ట్రీషియన్ ల "సి గ్రేడ్", "బి గ్రేడ్", "ఏ గ్రేడ్" ఖాళీలను గుర్తించి వాటిని అర్హులైన ఈ.పి ఫిట్టర్, ఈ పి ఎలక్ట్రీషియన్ లతో భర్తీ చేయాలని ఆయన కోరారు. పదోన్నతి కల్పనలో 2000 వ సంవత్సరం ఫిబ్రవరి 21 లో పేర్కొనబడిన కంపెనీ నియమ నిబంధనల ప్రకారం ఈ పి ఫిట్టర్, ఈ.పి ఎలక్ట్రీషియన్ లు "డి" గ్రేడ్ నుంచి "సి" గ్రేడ్ పదోన్నతి రావడానికి 7 సంవత్సరాల సమయం ఉందని ఆ నిబంధనలు సవరిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం "కెరీర్ గ్రోత్ స్కీమ్ పేరిట పదోన్నతులు తక్కువ సమయానికే వచ్చే విధంగా యాజమాన్యం తో ఒప్పందం చేయడం జరిగిందని, ఆ ఒప్పందం ఆధారంగా "డి" గ్రేడ్ నుంచి "సి" గ్రేడ్ కు రావడానికి మూడు సంవత్సరాల పూర్తి చేసి కంపెనీ సూచించే నిబంధనలు పూర్తి చేసిన ప్రతి ఒక్క ఈ పి ఫిట్టర్, ఈ పి ఎలక్ట్రీషియన్ పై పదోన్నతుల సాధనకు అర్హులుగా నిలుస్తారని ఒప్పంద ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు...ఏరియా నందు ఏర్పడిన ఖాళీల ఆధారంగానే మూడు సంవత్సరాలు పరిగణలోకి తీసుకుంటారని ఏరియాలో ఖాళీలు లేకపోతే ఐదు సంవత్సరాలకు "డి "గ్రేడ్ నుంచి "సి" గ్రేడ్ కు పదోన్నతి కి అవకాశం కల్పించే విదంగా యాజమాన్య ఒప్పంద ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని ఏరియాలో ప్రతి ఏటా ఏర్పడే "సి "గ్రేడ్ ఖాళీలు, "బి" గ్రేడ్ ఖాళీలు, ఏ గ్రేడ్ ఖాళీలను గుర్తించకుండా ఐదు సంవత్సరాల నిబంధన పదోన్నతికి యాజమాన్యం మొగ్గు చూపుతుందని దాని వల్ల మూడు సంవత్సరాలు పూర్తి చేసి "డి" నుంచి "సి" గ్రేడ్ కు వెళ్ళే అర్హులైన ఈ పి ఫిట్టర్, ఈ పి ఎలక్ట్రీషియన్ లు ఆర్థికంగా నష్టపోతున్నారని టి బి జి కె యస్ యాజమాన్యం తో చేసిన ఒప్పందం నీరుకారుతుందని, ప్రతి ఏటా ఏరియా నందు ఏర్పడే ఈ పి ఫిట్టర్ ఎలక్ట్రీషియన్ ల "సి" గ్రేడ్, "బి" గ్రేడ్, "ఏ" గ్రేడ్ ఖాళీలను గుర్తించాలని వాటిని అర్హులైన వారితో పారదర్శకంగా భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు స్వామి, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీతంతో ప్రయివేటుకు ఊడిగం

### కాంట్రాక్టర్ల సేవలో తరిస్తున్న ఉద్యోగి

### చిరుద్యోగులకే ఆంక్షలన్నీ లక్షల్లో వేతనాలు ఉన్నా...

### సంస్థకు వారిచ్చె సర్వీస్ సున్నా

### అధికారుల కళ్ళు కప్పి కాదు..

### కళ్ళ ముందే అన్నీ జరిగి పోతున్నాయి

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, నవంబరు, 30:

దక్షిణాది రాష్ట్రాల ఆయుపట్టు గా శిలాజ ఇంధన ఉత్పత్తి లో అనేక రికార్డులు నెలకొల్పిన సిరుల తల్లి సింగరేణి కి సిగలో పువ్వులా సంస్థ మనుగడను కాపాడుతున్న మణుగూరు ఏరియాలో కొందరు ఉద్యోగులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ కూడా సంస్థ చెవిలో పూలు పెడుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 6 జిల్లాలో విస్తరించిన సింగరేణి 22 భూగర్భ గనులు,17 ఉపరితల గనులతో లక్షల టన్నుల బొగ్గు వెలికితీయటం ద్వారా వేల కోట్ల లాభాలు సాధిస్తుంది. లక్ష్య సాధనకోసం శ్రమించిన కార్మిక వర్గానికి లాభాల్లో వాటాలు ఇస్తూ దేశంలో ఎక్కడలేని విధంగా కార్మిక వర్గ సంక్షేమం కోసం పెద్దపీట వేసింది. కొందరి కష్టం మాత్రమే అందరూ పంచుకుంటున్నారు అనటానికి సింగరేణి అనేక ఉదాహరణలు వెలుగు చూస్తున్నాయి.కన్నతల్లి లా ఆలనా పాలన చూస్తున్న సింగరేణి కి కొందరు ఉద్యోగులు వెన్నుపోటు పొడుస్తున్నారు.నెలవారిగా లక్షల్లో వేతనాలు అందుకుంటూ అడ్డదారి సంపాదన కోసం జీతం సింగరేణి నుంచి పొందుతూ సంస్థ లో అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న బడా కంపెనీలకు ఊడిగం చేస్తూ సంస్థ ఉనికినే దెబ్బతిస్తున్నారు. యంత్ర వినియోగ సామర్థం లో వెనుకబడిన సింగరేణి ఉత్పాదకత అంశాన్ని దెబ్బతిస్తున్న కార్మికుల పట్ల కఠిన వైఖరి అవలంబించాలని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సింగరేణి కొందరి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. మణుగూరు ఏరియా సింగరేణి ఉపరితల గనుల్లో నీటి ని వెలికితీసే టెండర్లు దక్కించుకున్న ఓ బడా కంపెనీ కి ఓ సింగరేణి లో



విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి తన పనులు గాలికి వదిలి ఆ కాంట్రాక్టు కంపెనీ సేవలో తరిస్తూ వేతనం మాత్రం సింగరేణి నుంచి పొందటం ఏరియా వ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తుంది. నెలకు రూ 2 కోట్లు తీసుకుంటూ మోటర్లతో గనుల్లోని నీటిని తోడాల్సిన పనుల్లో ఆ ప్రయివేట్ కంపెనీ బాధ్యత లన్ని మోస్తున్న సింగరేణి ఉద్యోగి భారీగా డబ్బులు మూటగట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారులు ,తోటి కార్మికులు ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం తపిస్తుంటే సదరు ఉద్యోగి మాత్రం ఇవేవీ తనకు సంబంధం లేనట్లు వ్యవరిస్తున్న మణుగూరు ఏరియా యాజమాన్యం ఉదాసీనంగా ఉండటం పట్ల కార్మిక వర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తుంది.




## మణుగూరులో హెల్త్ క్యాంపు విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 30:



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చే పల మార్కెట్ ఏరియాలోని మాంటిసోరి స్కూల్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సిఎస్బి బ్యాంక్ సహకారంతో భద్రాచలం పట్టణానికి చెందిన రాధా హాస్పటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా. ఈ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ సాయి మోహన్ యాదవ్, డాక్టర్ ఆలిన శాంతి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది బిపి,షుగర్, థైరాయిడ్, వంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అధినేత యూసఫ్ షరీఫ్, టీవై జే ఏ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, భద్రాచలం అబ్రహం రాజేష్ సి ఎస్ బి బ్యాంక్ మేనేజర్, వారి సిబ్బంది, రాధ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పీ అబ్దుల్ రెహమాన్

### పోలీస్ సిబ్బందికి అధికారులకు పలు సూచనలు

అన్నపరెడ్డిపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నపురెడ్డిపల్లి మండలంలో ఏర్పాటు చేసిన పెద్దిరెడ్డిగూడెం,నరసాపురం,అన్నపురెడ్డిపల్లి గ్రామాల్లోని రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పోలీస్ శాఖ డిఎస్పి ఎస్కె అబ్దుల్ రెహమాన్ ఆదివారం సందర్శించారు.నామినేషన్ కేంద్రాలను డిఎస్పీ పరిశీలించి.కేంద్రాల వద్ద జన సమూహంతో రద్దీ లేకుండా పర్యవేక్షిస్తూ...ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ జరిగేలా అధికారులు...పోలీస్ సిబ్బంది పగడ్బందీగా విధులు నిర్వహించాలని డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశించారని.ఎస్సై విజయ్ సింహారెడ్డి తెలియజేశారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పదవి విరమణ పోందిన ఉద్యోగికి ఘనంగా సన్మానం

**ఇల్లందు అర్బన్ ,నవంబర్ 30, ప్రభాతవార్త:**

ఇల్లందు సింగరేణి సిహేచ్పి లో జనరల్ అసిస్టెంట్ గా వీధులు నిర్వహిస్తున్న హేమంత్ కుమార్ ను కార్మికులు అధికారులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆయన పదవీ విరమణ సందర్భంగా జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎ గంగాధర్ హేమంత్ ను పూలమాలలు, శాలువాతొ సన్మానించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో హేమంత్1989 లొ విధుల్లో చేరి 36 సంవత్సరాల సర్వీస్ ఒక అంకితాభావంతో పనిచేసారని సర్వీస్ మొత్తంలో ఎటువంటి రిమార్కు లేకుండా సర్వీస్ పూర్తి చెసారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్,



.ఎల్.మణి రవీందర్, పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్,ప్రాతినిధ్యం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్డీ మహబూబ్,దాట్ల శ్రీకాంత్,బట్టు రవి, ముకేష్ పాసి,జర్పుల నరేష్, కొంటు వీరస్వామి, ప్రవీణ్ కుమార్,మేఘరాజ్, మందాల సమ్మయ్య, విజయ్ శ్రీనివాస్, హేమంత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకుందాం

**ఇల్లందు, నవంబర్ 30, ప్రభాతవార్త:**



రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఇల్లందు డీఎస్పీ యన్. చంద్రభాను విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాణిక్యారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో కీలమార్గదర్శకాలను వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరిగేందుకు దారితీయకుండా భద్రత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.ప్రధాన నిషేధాల అంశాలు,ఓట్లను పొందేందుకు డబ్బు, మద్యపానం, బహుమతులు పంపిణీ చేయడం నిషిద్ధం ఓటర్లపై ఒత్తిడి,



బెదిరింపు, బలవంత పిలుపు చేయడం నేరంగా పరిగణించబడుతుంది అన్నారు.ప్రచారంఅనుమతించిన సమయవేళ్లలో, అధికారుల అనుమతితో మాత్రమే జరగాలి. పోలింగ్ స్టేషన్ దగ్గర పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకువచ్చేందుకు అనుమతి లేదు ఓటర్లు క్యూలో శాంతియుతంగా నిలబడాలి, 50,000 రూపాయల కన్నా ఎక్కువ నగదుతో ప్రయాణం చేయవద్దు ఇది ఎన్నికల నియమావళిలో భాగం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50,000 వేల పై చిలుకు డబ్బులను ఎవరైనా ఎక్కడికైనా తీసుకోని వెళ్లడం లేకపోతే తీసుకోని రావడం లాంటివి జరిగినప్పుడు సరైన ఆధార పత్రాలు తప్పని సరి లేకపోతే ఆ డబ్బులు జాప్తు చేయబడును.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా కొమరారం పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత గెలిచిన అభ్యర్థులు వేడుకలు, ర్యాలీలు వంటి కార్యక్రమాలు పోలీసుల అనుమతితోనే నిర్వహించాలని క్లారిటీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్ఐ నాగుల్ మీరా సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి హాస్పిటల్ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా షేక్ మహబూబ్

**ఇల్లెందు, నవంబర్ 30, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా హాస్పిటల్ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా షేక్ మహబూబ్ ను ఆదివారం నియమించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎంఓ నరసింహారావు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ శారదా దేవి, డాక్టర్ కశ్యప్, డాక్టర్ దీప్తి, ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ సౌభాగ్య వేణి, స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి ్మ, శాంత కుమారి, ఫార్మసిస్ట్ సునీత, ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల ఫైనల్‌ను పరిశీలించిన వాసిరెడ్డి సీతారామయ్య



**రుద్రంపూర్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల ఫైనల్ మ్యాచ్‌కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... క్రీడలు క్రీడాకారుల మానసిక, శారీరక దృఢత్వం కోసం తప్పనిసరి అని అన్నారు. ప్రతి సంవత్సరం క్రీడల నిర్వహణ పట్ల కోల్ ఇండియా కంపెనీలు క్రీడా క్యాలెండర్‌తో ముందుకు రావడం హర్షణీయం అని అన్నారు. గెలిచినా, ఓడినా స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ఉంటే విజయం ఎప్పటికైనా సాధ్యమవుతుందని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

### - క్రీడాకారులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలి: సీతారామయ్య డిమాండ్

అండర్‌గ్రౌండ్‌లో ఉద్యోగం కష్టంతో కూడుకున్న పని అని పేర్కొంటూ, క్రీడాకారులకు స్పోర్ట్స్ విషయంలో ఆట వరకు మాత్రమే రిలీఫ్ ఇవ్వడం వల్ల వారు రాణించే అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారికి ప్రత్యేకంగా వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోల్ ఇండియా మరియు సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేశారు.




### - గాయపడ్డ క్రీడాకారుడికి వేతనం చెల్లించడంలో ఆలస్యం వద్దు

ఆదివారం పోటీలో కబడ్డీ ఆడుతూ తీవ్రంగా గాయపడ్డ సింగరేణి టీం



క్రీడాకారుడు కార్తీక్ ను తాను సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించడం జరిగిందని సీతారామయ్య తెలిపారు. గాయపడ్డ క్రీడాకారులకు వేతనం ఇవ్వడంలో ఆలస్యం చేయకుండా, త్వరితగతిన వేతనాలు చెల్లించాలని ఆయన యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

### - స్పోర్ట్స్ సూపర్వైజర్లను వెంటనే నియమించాలి..

క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సుమారు పదిహేను సంవత్సరాల క్రితం స్పోర్ట్స్ సూపర్వైజర్లను నియమించారని గుర్తు చేస్తూ, ఇప్పటికైనా స్పోర్ట్స్ సూపర్వైజర్లను నియమించి వారికి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.అనంతరం హోరాహోరీగా జరిగిన ఈ పోటీలో విజేతగా నిలిచిన డబ్ల్యూసీఎల్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన సింగరేణి జట్టుకు వాసిరెడ్డి సీతారామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, గట్టయ్య, క్రిస్టోఫర్, సుధాకర్,నరసింహారావు, హుమాయూన్, సందేబోయిన శ్రీనివాస్, మధు కృష్ణ, కమల్, ఏ.ఆర్.కె. ప్రసాద్, రాంబాబు, మండల రాజేశ్వరరావు, సాయి పవన్,తోట రాజు,మెంగన్ రవి, బన్ను వెంకటేశ్వర్లు,ప్రేమ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తానా ప్రపంచ సాహిత్య వేదిక కార్యక్రమంలో పాపకొల్లు హై స్కూల్ విద్యార్థిని వర్షిత

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 30:**



తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో "బాల సాహిత్య భేరి" పేరుతో ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల బాలకవుల సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవ్యాప్తంగా ఉన్న బాల, బాలికలు "కథ, వచన కవిత, గేయం, పద్యం" విభాగాలలో తమ స్వీయ రచనలను వినిపించాలి. ఒక్కొక్కరికి మూడు నిమిషాల సమయం కేటాయించబడింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని భూక్యా వర్షిత ఎంపికై పాల్గొంది. తన స్వీయ రచన కథను జూమ్ ద్వారా వినిపించేందుకు ఎంపికై పాల్గొనడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులను బాల కథా రచయితలుగా తీర్చిదిద్దుతూ, కృషి చేస్తున్న తెలుగు బోధన ఉపాధ్యాయురాలు ఉరిమళ్ల సునందను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరాసాహెబ్ అభినందించారు.

## ఎస్టీలు లేని గ్రామంలో ఎస్టీ రిజర్వేషన్లు

### - పాండురంగాపురంలో ఎన్నికలను బహిష్కరిస్తున్న స్థానికులు

**పాల్వంచ టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీలో ప్రజలంతా ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరూ కలిసి నిర్వహించిన సర్వే ప్రకారం ప్రభుత్వానికి నివేదికలు అందించారు. ప్రకారమే ఎన్నికల సంఘం పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేసింది. అయితే తప్పిదం ఎవరో తెలియదు కానీ ఇప్పుడు ఆ పంచాయతీ కేటాయించిన రిజర్వేషన్ వారికి శాపంగా మారిందని చెప్పక తప్పదు. తమ పంచాయితీలో ఎస్టీలు ఎవరూ లేకపోయినా ఎస్సీ రిజర్వేషన్ ఎలా కేటాయించారు... అంటూ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీలు లేని గ్రామంలో ఎస్టి రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారంటూ అధికారులు నిలదీస్తున్నారు. తన పంచాయతీలో 8 వార్డులు ఉండగా నాలుగు వార్డులు ఎస్టి, నాలుగు వార్డులు జనరల్ తో పాటు సర్పంచ్ ఎస్టీ మహిళను కేటాయించడంతో అసలు ఎస్టీలు లేని తమ గ్రామంలో ఎస్టిలకు ఎలా కేటాయిస్తారు ప్రశ్నిస్తున్నారు దీనిపై అధికారుల సమాధానం చెప్పాలని రిజర్వేషన్లు మారుస్తారా లేదా అంటూ నిలదీస్తున్నారు.




# ఎన్నికల్లో ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి

**అశ్వారావుపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించాలని సిపి ఐ యంఎల్ ప్రజాపంథా జిల్లాసెక్రటేరియట్ సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని కావడిగుండ్ల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం బాడిస లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో గ్రామ అభివృద్ధి చెందాలంటే నిరంతరం ప్రజలలో ఉండి ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రజాపంథా అభ్యర్థులను భారీ మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ఓటరుకు విజ్ఞప్తి చేశారు. పేదల కోసం పోరాడే ప్రజాబంధు తరపున ఓటర్లు నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మండల నాయకులు గొంది లక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి , సి పి ఐ యంఎల్ ప్రజాపంథా గ్రామ నాయకులు కంగాల కన్నయ్య,



వాసం పోతురాజు, మడకం ముత్యాలరావు, కణితి గోపాల రావు, కంగాల వెంకటేష్, మడివి నాగేశ్వరావు, కణితి జగ్గారావు,సరియం లక్ష్మణ్ రావు,కారం వెంకటేష్, మడకం కృష్ణ, మడకం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన తాటి



**దమ్మపేట నవంబర్ 30 ప్రభాతవార్త :**

అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని గండుగులపల్లి లోని తుమ్మల నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అశ్వారావుపేట నియోజకవర్గంలో సమస్యలను, అలానే అశ్వారావుపేట నియోజకవర్గం లోని ఐదు మండ లాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్ల అందించాలని విజ్ఞప్తి చేశారు. తాటి విజ్ఞప్తిపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు సానుకూలంగా స్పందించారని తాటి వెంకటేశ్వర్లు అన్నారు.

# గుట్టను కొల్లగొడుతున్న అక్రమార్కులు

**మట్టి తోలకాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి.**

**..9 టిప్పర్లు రెండు జెసిబిలు స్వాధీనం....**

**వేంసూర్,నవంబర్ 30,ప్రభాతవార్త.**



ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టను కొల్లగొట్టి రాత్రి,పగలు ఇష్టానుసారంగా మట్టితోలకాలు జరుపుతూ లక్షల రూపాయలు దండుకుంటున్న అక్రమార్కులపై ఖమ్మం టాస్కోఫ్స్ పోలీసులు మెరుపుదాడిచేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టితోలకాలు జరుపుతున్నారన్న సమాచారం రావడంతో ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి ఆదివారం టిప్పర్ల, జెసిబిలను,స్వాధీనం చేసుకున్నారు.వేంసూర్ పెద్దగుట్ట ను గత కొన్ని రోజులుగా తవ్వుకుంటూ మట్టి తోలకాలు జరిపి అమ్ముకాలు జరుగుతున్న సమాచారాన్ని టాస్కోఫ్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ఆదివారం ఖమ్మం నుంచి టాస్క్ ఫోర్స్ పోలీసులు పెద్దగుట్ట వద్ద అక్రమంగా మట్టిదవుతున్న రెండు జెసిబిలను,9 టిప్పర్లను స్వాధీనం తీసుకొని పోలీస్ స్టేషన్లో హ్యాండ్వార్ చేయడం జరిగింది.ఈ విషయమై వేంసూర్ ఎస్సై కవితను ఈ విషయమై అడగ్గా,అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న 9 టిప్పర్లను రెండు జెసిబిలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్టేషన్ కు హ్యాండ్ వర్ చేశారని ఆమె తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్ దాఖలు



**దమ్మపేట నవంబర్ 30 ప్రభాతవార్త**

:దమ్మపేట గ్రామపంచాయతీ అభ్యర్థినిగా బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న దారా రోహిణి, ఎనిమిదవ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సున్నం శ్రీను ఆదివారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## సాంబశివరావు కుటుంబానికి ఆర్థిక సాయం



**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మీసేవ నిర్వాహకుడు ముక్తి సాంబశివరావు కు టుంబానికి తెలంగాణ మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహా యాన్ని భార్య జ్యోతి,మృతుడి తండ్రి ముత్తయ్యకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు చిత్రప టానికి తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ రాష్ట్ర,జిల్లా సభ్యులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక,వాణిజ్య విభాగం కన్వీ నర్ మూడ్ మహేందర్,ఖమ్మం జిల్లా టీఏఎ కోశాధికారి షేక్ తాజుద్దీన్,మీ సేవ నిర్వాహకులు సతీష్,రాజు,భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా టీ ఎంఎ సభ్యులు ఇర్ప కిషో ర్ తదితరులు పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

### వరి ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ పట్టాలు కప్పాలి

### వర్షం తగ్గిన తర్వాతనే వరి కోతలు చేపట్టాలి

**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి రైతులకు ఆదివా రం పలు సూచనలు చేశారు.వాతావరణ సూచనల ప్రకారం దిత్వా తుఫాన్ కార ణంగా వర్షం కురిసే అవకాశం ఉన్నందు న వరి కోసిన రైతులు ధాన్యాన్ని తడవ కుండా టార్పాలిన్ పట్టాలు కప్పుకోవాలని సూచించారు.రాబోవు మూడు రోజులు వర్ష సూచన ఉన్నందున వర్షం తగ్గిన తర్వాతే వరి కోతలు చేపట్టాలని ఆమె కోరారు

## సాంబశివరావు సేవలు మరువలేనివిని



**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

మాజీ మంత్రి దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన శిష్యుడు,ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు,జర్నలిస్ట్ ముక్తి సాంబశివరావు ఇటీవల కామేపల్లి లో గుండెపోటుతో మృతి చెందారు.ఆదివారం నిర్వహించి న సాంబశివరావు దశదినకర్మ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని కోరారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ సాంబశివరావు మరణం తీరని లోటని, పీసా లాంటి చట్టాలపై ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి అని,వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,వివిధ పత్రికలలో విలేకరిగా పని చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచే సిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి లేకపోవ డం,గుండె వ్యాధితో మరణించడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశా రు.ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ తో చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది మరణిస్తున్నారని, ముఖ్యంగా యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని,సాధ్యమైై నంతవరకు ఇంటి ఆహారాన్ని స్వీకరిం చాలని,క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఇలాంటి అకస్మాత్తు మరణాలకు దూరంగా ఉండవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,తోటకూరి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ నల్లమో తు లక్ష్మయ్య,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జ ర్లపూడి రాంబాబు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనా రాయణ,ఏ.రాందాసు, బి.సుమన్,బి. సీతారాములు,బావ్ సింగ్,బాదావత్ నాగరాజు,మాలోత్ సరిర్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో జనసేన పొత్తు

**దమ్మపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

:స్థానిక పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో జనసేన పార్టీ కలిసి పోటీ చేస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ తెలియజేశారు. జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే ప్రతిపక్ష పార్టీకి అవకాశం కల్పించినట్టు అవుతుందని, అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఓటు బ్యాంకు చీలకుండా పొత్తు లో వెళుతున్నామని తెలియజేశారు. జనసేన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ సహకారంతో కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## నామినేషన్ సెంటర్ల పరిశీలన



**దమ్మపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త :**

దమ్మపేట మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీల నామినేషన్ సెంటర్లను 10 ఏర్పాటు చేశారు. వాటిని స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి ,స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నామినేషన్ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# వైద్య సేవలో వైరా లయన్స్ ఫస్ట్, సంపాదన కాదు ఆరోగ్యం ముఖ్యం

**వైరా టౌన్ నవంబర్ 30 (ప్రభాత వార్త**

నిరు పేదలకు వైద్య సేవలు అందించడంలో డాక్టర్స్ అసోసియేషన్ వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉన్నాయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రశంసించారు. స్థానిక శారదా నర్సింగ్ హోమ్ నందు ఖమ్మం ప్రశాంతి హాస్పటల్ వారి సౌజన్యంతో వైరా డాక్టర్స్ అసోసియేషన్ లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ హెల్త్ క్యాంప్ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ లు ఈ మెగా హెల్త్ క్యాంపులో నిరుపేదలకు సేవలందించడం పట్ల అభినందించారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను నేను గమనిస్తూనే ఉన్నానని అనేకమందికి సేవలందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు సమాజంలో అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ లయన్స్ క్లబ్బులని ఈ సందర్భంగా పేర్కొన్నారు లయన్స్ కంటి హాస్పిటల్ నుండి కంటి పరీక్షలు నిర్వహించి అనేకమందికి సేవలందించి ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి మనిషి సంపాదనలో ముందున్నారని డబ్బు ముఖ్యం కాదని మనం ఎంత సంపాదించినా ఆరోగ్య కన్న



నించింది లేదని అన్నారు వైరా లయన్స్ క్లబ్ మరియు డాక్టర్స్ అసోసియేషన్ వాళ్ళందర్నీ ప్రత్యేకంగా అభినందించారు డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుడాక్టర్ దారెల్లి కోటయ్య లయన్స్ క్లబ్బులు సంయుక్త నిర్వహించి ఉచితంగా రోగులకు అందుబాటుకు తేవడం అభినందనీయమని అన్నారు ఈ వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం డాక్టర్ కాపామురళి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ అసోసియేషన్ వైరా లయన్స్ క్లబ్ ల నుండి మరిన్ని సేవా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు మరెన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది ఖమ్మం కు చెందిన ప్రశాంతి హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ వారద విజయ్ కుమార్ హాజరై రోగులను పరీక్షించారు వీరిలో కొంతమందికి గుండెకు సంబంధించిన వ్యాధులు ఉన్నట్లు నిర్ధారించారు. గుండెకు సంబంధించిన పరీక్షల్లో 190 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రశాంతి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కేసోజు భరత్ బాబు డాక్టర్స్ డి బసవయ్య చౌదరి చనుమోలు ప్రవీణ్ కృష్ణ ప్రసాద్ హార ప్రదీప్ రాయిని తాటిబండ్ల హేమంత్ రాజకుమార్ చింతపల్లి పయ్యావుల కిషోర్ కుమార్ వివిధ విభాగాలకు చెందిన రోగులను పరీక్షించారు. ఈ మెగా వైద్య శిబిరం నందు దాదాపు 600మంది రోగులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్యట్రెజరర్ డాక్టర్ నీల సతీష్ కుమార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు డాక్టర్స్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు డాక్టర్ దారెల్లి హరిత రీజన్ చైర్మన్ నగేష్ జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి మాదినేని సునీత నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు మిట్టపల్లి సత్యంబాబు తదితరులుపాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పంద న

**కారేపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త**



అమ్మ హాస్పిటల్స్ నిర్వాహకులు అజ్మీర భగత్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి జిల్లా పరిషత్ నందు నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరానికి ఉదయం నుండి భారీ సంఖ్యలో సమీప గ్రామాల ప్రజలు తరలివచ్చి తమ పేరును నమోదు చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నిర్వాహకులు స్పెషలిస్ట్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు అజ్మీర భగత్ సింగ్ సుమారు 400 మందికి పైగా వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సమీప గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషదాయకమని తెలిపారు. ఈ శిబిరంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు అజ్మీర భగత్ సింగ్, ఎముక కండరాల వైద్య నిపుణులు అజ్మీర సుభాష్ చంద్రబోస్, స్త్రీ వైద్య నిపుణులు దీపిక లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు.

## కార్యకర్తలు అధైర్య పడవద్దు మీ వెంట మేమున్నాం

**కారేపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త**



పలు గ్రామాల్లో బి ఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు స్వార్థ రాజకీయాలతో ఇతర పార్టీలో చేరిన బి ఆర్ఎస్ పార్టీకి వచ్చిన నష్టం ఏదీ లేదని కార్యకర్తలు అధైర్య పడవద్దని మీ వెంట మేమున్నామని బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ మాజీ ఉపాధ్యక్షులు గుగులోతు జుంకీలాల్ అన్నారు. కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ నేతలు ఇతర పార్టీలకు వెళ్లిన కార్యకర్తలు మనోధైర్యంతో ఎన్నికల్లో పనిచేయాలన్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికల్లో మండలంలోని అనేక పంచాయతీల్లో బి ఆర్ఎస్ పార్టీ పటిష్టంగానే ఉందని మేజర్ పంచాయతీలు గెలుచుకునే దిశలో కార్యకర్తలు పని చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన నేటి ప్రభుత్వ విధానాలను ప్రజల అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. టిఆర్ఎస్ పాలనలోనే అనేక పంచాయతీలు అభివృద్ధి చెందాయని గడచిన రెండు సంవత్సరాలలో పంచాయతీలకు నిధులు రాకపోవడంతో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని పరిశీలించి నేటి ప్రభుత్వ పనితీరును చూడాలని ఓటర్లకు నచ్చ చెప్పే విధంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# దుర్గాప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం.

**ఏన్కూరు,నవంబర్ 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన భత్తుల దుర్గాప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ కాలువలో జారి పడి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆదే గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మెడికల్ ట్రాన్స్ పోర్టు ఆఫీసర్ బొర్రా తిరపయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తనవంతుగా కుటుంబానికి అంద జేశారు. బొర్రా తిరపయ్య ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాల కు ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బొర్రా తిరపయ్య మండల పరిధి



లోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో ఆగ్రామంలో ఎలాం టి కార్యక్రమాలకైనా తన చేతనైనంత సహాయాన్ని ఆయన అందజేస్తున్నా రు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తెప్పల సత్యం, ఏండా వెంకటేశ్వర్లు, ఇస్సన్న పల్లి నాగేశ్వరరావు, వేముల సీతారాములు, బండ యల్లయ్య, భత్తుల యల్లయ్య, ఎస్ కే ముస్తఫా, రాయల ప్రశాంత్, దేవల యల్లయ్య, కుంచపు వెంకన్న, వేముల నాగరాజు, బొర్రా నరేష్, భత్తుల రమణి, చింతల నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.




## సెల్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్థులు ఆందోళన.





**వైరా రూరల్ నవంబర్ 30 (ప్రభాతవార్త )**

వైరా మండల పరిధిలో సిరిపురం కేజీ గ్రామంలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి అని గ్రామస్తులు నిరసన తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా టవర్ల నిర్మాణం జరుగుతుండడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం వల్ల వృద్ధులు, చిన్నారులు, గర్భిణులపై తీవ్ర ప్రభా వం చూపి చర్మ సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక పంచాయతీ సెక్రెటరీ కి మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణ జరిపించి నిర్మాణ పనులను నిలిపివేయాలని అధికారులు కోరారు.

## నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**కారేపల్లి నవంబర్ 30 ప్రభాతవా ర్త**

సింగరేణి మండలం రేగులగూడెం, రామకృష్ణాపురం గ్రామాలలో బీటీ రోడ్లు, నూతన రోడ్ల నిర్మాణము చేయుటకు నిదులు మంజూరు చేయాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ్డగోడు ఐలయ్య గ్రామస్తులు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఆదివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి హామీ ఇవ్వడం లేదని ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ రహదారులకు నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూకారేపల్లి మొండిగేటు నుండి అనంతారంగా బీటీ రోడ్డు గ్రామం మీదగా చీమలవారిగూడెం వరకు 2 కి.మీ బీటీ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగారేగులగూడెం నుండి న చెరువుకట్ట మీదగా రామకృష్ణాపురం వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన ఒక కిలోమీటర్ బీటీ రోడ్డు, ఒక కల్వర్టు నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంత గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. మండెపూడి పూడి రామయ్య కుంట నుండి రేగులగూడెం రోడ్డు వరకు కిలోమీటరు గ్రావెల్, మెటల్ రోడ్డు వేయవలసి ఉందన్నారు. సానుకూలంగా దించిన ఎమ్మెల్యే త్వరలోనే ఈ రహదారులకు నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వర్లు రామకోటి మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ తో వరి పంట జాగ్ర త్త

కారేపల్లి: దిత్వా తుఫాన్ తో రైతులు తమ వరి పంటను జాగ్రత్తపరుచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ దిత్వా తుఫాన్ వలన వర్షం పడే అవకాశం ఉంది కాబట్టి రైతులు వరి పంట కోసిన వారు ధాన్యాన్ని వర్షం వల్ల తడవకుండా, వర్షము నుండి కాపాడుకోవడానికి ధాన్యం పై టార్పాలిన్ పట్టాలు కప్పుకోవాలని సూచించారు.

## వేంసూర్ మండలంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**వేంసూర్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం రోజు మండలంలోని ప్రగతినగర్ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచపర్తి ఎస్సీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుశీల, అడసర్లపాడు ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి హెచ్ నాగేశ్వర రావు, వేంసూరు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దా తిమ్మిడి. నాగరాజు, ఈ సదస్సు ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో



కాలనీ ప్రజలు కిన్నెర మారయ్య, నాగరాజు, రవి, అరవింద్, రాజీవ్ కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.




## వేంసూర్ మండలంలో పర్యటించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**వేంసూర్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

వేంసూరు మండలంలో ఆదివారం రోజు సబ్ కలెక్టర్ కల్లూరు, అజయ్ యాదవ్ పర్యటించారు. మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పీపీసీ లను తనిఖీ చేసి, ధ్రువీకరించబడిన రికార్డులు, రైతు పిపిసీ ఇన్చార్జిలతో సంభాషించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, దిత్వా తుపాను గురించి రైతులకు అవగాహన కల్పించారు. కుంచపర్తి గ్రామంలోని ప్రభుత్వ భూమి సమస్యను సైట్ విజిట్ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేంసూర్ తహసిల్దార్ మాణిక్యరావు, ఎం ఏ ఓ రామ్మోహన్



రావు, రైతులు గ్రామ ప్రజలు వెంకటేశ్వరరావు, శ్రీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ప్రారంభం

**కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:**



కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ లో చెరుకు క్రషింగును ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు, రఘునాథ్ బాబులు ఆదివారం ప్రారంభించారు. తొలుత ఫ్యాక్టరీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రైతులు కార్మికులు సమక్షంలో చెరకు గడలను మిషనరీలో వేసి క్రషింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగావైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు మాట్లాడుతూ రైతులను ఫ్యాక్టరీ అన్ని విధాల ఆదుకుంటూ, రాయితీలిస్తూ రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ఏడాది సిజన్లో తమ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో కేవలం రూ 25 వేల టన్నులు చెరకు క్రసింగ్ చేయనున్నట్లు తెలిపారు. రైతులందరూ చెరుకు సాగు పై దృష్టి సారించి ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించాలని రైతులను వారు కోరారు. చెరకు టన్నుకు మద్దతుధర రూ 3,500 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో చెరకు నరికి ఫ్యాక్టరికి తరలించాలనికోరారు. ఈ కార్యక్రమంలో కేన్ అడ్వైజర్ నరసింహమూర్తి, పర్సనల్ మేనేజర్ కుమార్, అకౌంటెడ్ శ్రీనివాసరావు, చంద్ర, పలువురు ఫ్యాక్టరీ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.



## తొలిరోజు 19 నామినేషన్లు దాఖలు

### 4 సర్పంచ్, 15 వార్డులకు నామినేషన్లు

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

రెండో విడత నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చంద్రుగొండలో ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియలో ఆదివారం నాలుగు సర్పంచ్ 15 వార్డు సభ్యులకు నామినేషన్ల దాఖలైనట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల గాను నాలుగు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో మద్దుకూరు గ్రామం నుంచి ఒక సర్పంచ్ అభ్యర్థికి




నామినేషన్ దాఖలు కాగా.. గానుగపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో తుంగారం నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు, గానుగుపాడు నుంచి ఒక సర్పంచ్ అభ్యర్థి, నామినేషన్ దాఖలు చేశారు, అలాగే 15 వార్డు సభ్యులకు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. గానుగుపాడు నుంచి మాజీ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పోలింగ్ నామినేషన్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన స్టేట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి.లావణ్య

### నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఎన్నికల నియమాలు పాటించాలి

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా రెండో విడత నామినేషన్ల ప్రక్రియ చంద్రుగొండ మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆదివారం స్టేట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి లావణ్య, జడ్పీ సీఈఓ జిల్లా ఎన్నికల అధికారి బి నాగలక్ష్మి తో కలిసి ఆకస్మికంగా



సందర్శించారు. మండల పరిధిలోని చంద్రుగొండ, దామరచర్ల, నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థుల సమర్పించే నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అభ్యర్థులకు ఏ సందేహం వచ్చినా అధికారులు వారికి క్లుప్తంగా వివరించాలన్నారు. జనరల్ వార్డులో నిలబడే అభ్యర్థులు తప్పనిసరిగా అది ఎస్టీ అయినా జనరల్ అయినా నామినేషన్ రుసుము జనరల్ కేటగిరి రుసుము చెల్లించాలన్నారు. నామినేషన్ సమయంలో ఏదైనా పత్రం మరిచిపోతే చివరి రోజు అది తప్పనిసరిగా అందించాలన్నారు. ఎన్నికల అధికారులు అభ్యర్థుల దరఖాస్తులను నిన్నంగా పరిశీలించి నామినేషన్లను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక ఎన్నికల అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల పంచాయతీ అధికారి ఖాన్, ఆర్ఓ లు వెంకటేశ్వరరావు, రంజిత్ కుమార్, కార్యదర్శులు జి రాజేందర్, ఎల్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పండగలా జరిగిన కల్లూరు మండల ఫోటోగ్రాఫర్స్ వనభోజనాలు

**కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:**



కల్లూరు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వనభోజనాల వేడుకల్లో సభ్యులు సరదాగా సమయం గడిపారు. మండల పరిధిలోని అందమైన మామిడి తోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు కలిసి ఆనందించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ భోజనాలతో కూడిన ఈ వేడుక పాల్గొన్న అందరినీ ఉత్సాహంగా మార్చింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు, పెద్దలు మాట్లాడుతూ ఈ వనభోజనాలు వలన మా వృత్తిపరమైన ఒత్తిళ్ల నుంచి విముక్తి ఇచ్చి, బంధాలను మరింత బలోపేతం చేసింది అని. ఫోటోగ్రాఫీ రంగంలో మనం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అని తెలిపారు. మండలం లోని వివిధ స్టూడియోల నుంచి చేరుకున్న సభ్యులు గ్రూప్ ఫోటోలు, క్యాండిడ్ షాట్లు తీసుకుంటూ స్వంత వృత్తిని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల ఫోటోగ్రాఫర్ల మధ్య ఐక్యత, సౌహార్దం పెరిగాయి. స్థానిక ప్రజలు కూడా ఈ సందర్భాన్ని ప్రశంసించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు...

## నర్సాపురం నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ నాగలక్ష్మి

**అన్నపరెడ్డిపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండో విడతలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఏర్పాటు చేసిన మూడు నామినేషన్ కేంద్రాల్లో నర్సాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా పరిషత్ సిఈవో బి నాగలక్ష్మి ఆదివారం సందర్శించారు. రిటర్నింగ్ అధికారులు పారదర్శకంగా ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని. నామినేషన్ కేంద్రంలో ముగ్గురు వ్యక్తులను మాత్రమే అనుమతించి. నామినేషన్ పత్రాలను పరిశీలించి స్వీకరించాలని. నామినేషన్ కేంద్రంలో జన సమూహంతో రద్దీ వాతావరణం నెలకొనకోకుండా సమయపాలన పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని. పలు సూచనలు చేశామని తెలియజేశారు. తొలిరోజు అబ్బుగూడెం, నరసాపురం గ్రామాల నుండి ఆరో వార్డులకు ఒక్కొక్క నామినేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. జడ్పీ సీఈఓ సందర్శనలో ఎంపీడీవో మహాలక్ష్మి, యుడిసి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీలు సతీష్, సురేష్, గురునాథం, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణకుమారి తదితరులు ఉన్నారు.



# మండలవ్యాప్తంగా ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ..
## తొలిరోజు సర్పంచ్ 4, వార్డు సభ్యులుగా 2 నామినేషన్లు దాఖలు

**కూసుమంచి, నవంబర్ 30, (ప్రభాతవార్త) :**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడత ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ ల ప్రక్రియ ఆదివారం కూసుమంచి మండలంలో ప్రారంభమైంది. మండలంలోని 41 గ్రామ పంచాయతీలకు, 364 వార్డులకు గాను నామినేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. మొత్తం 13 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. తొలి రోజు అయిన ఆదివారం గైగొళ్లపల్లి1, పాలేరు1, మల్లేపల్లి 1, జీళ్లచెరువు 1 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు నామినేషన్ లను అభ్యర్థులు దాఖలు చేశారు. అదే విధంగా, కూసుమంచి పంచాయతీలో, పాలేరు పంచాయతీలో వార్డులకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు ఎన్నికల



అధికారులు చేశారు. నామినేషన్ ప్రక్రియను కూసుమంచి ఎంపీడీఓ తాటిపాముల జశ్వంత్ కుమార్, మండల పంచాయతీ అధికారి రాంచందర్రావు, ఇతర సిబ్బంది, తదితరులు పరిశీలించారు.

# నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత వెల్లడి**

**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి శ్రీలత వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత మాట్లాడుతూ అందరి సహకారంతో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె చెప్పారు. జిల్లా లోనే నేలకొండపల్లి మేజర్ పంచాయతీని మోడల్ గ్రామ పంచాయతీగా



తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి, ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నేలకొండపల్లి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న తన నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య. రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, చెరుకూరి వీరభద్రం, గుండా బ్రహ్మం, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల అంజనీ, గెల్లా జగన్ మోహనరావు, రాజపుత్ర శ్రీనివాసిసింగ్, గూడవల్లి రామబ్రహ్మం, రాయపూడి నారాయణరావు, మోర మల్లయ్య, కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ అయితనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి సీపీఎంలో పలు కుటుంబాల చేరిక

**కూసుమంచి, నవంబర్ 30 (ప్రభాతవార్త) :**

మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో పేరెల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో పలుకుటుంబాల సభ్యులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మండల పార్టీ కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ సమక్షంలో సీపీఎం తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో తన తాత,తండ్రుల నుండి ఉంటున్న పేరెల్లి శ్రీనివాసరావు, పేరెల్లి వెంకటరమణ, తాళ్లపల్లి మనోజ్ కుమార్, పేరెల్లి మహేష్, తో పాటు పలు కుటుంబాలకు చెందిన



కాంగ్రెస్ కార్యకర్తలు సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా పేరెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎంతో సేవలు చేసి తమ తాత తండ్రుల నుండి కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న వారిని పార్టీ నాయకత్వం గుర్తించకుండా, ఇంకా పదవుల పంపకాలలో ఇచ్చిన వారికే ఇస్తూ కష్టపడే కార్యకర్తలను విస్మరిస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై విరక్తి చెంది సీపీఎంలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడం వల్లనే ప్రజలు విసుగు చెంది ముత్యాలగూడెం గ్రామంలో సీపీఎంలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లెల సన్మాతరావు, చిట్టూరి వెంకన్న, కృష్ణయ్య, బడేటి శీను, తదితరులు ఉన్నారు.

# సీపీఎం అభ్యర్థులను గెలిపించండి.

**కూసుమంచి, నవంబర్ 30 (ప్రభాతవార్త) :**



మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గ్రామాల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సీపీఎం నుండి సర్పంచ్ అభ్యర్థిగా చీర్ల రమాదేవి నామినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎం పార్టీని ప్రజలు ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ భానోత్ భారతి, తాళ్లూరి రవి, మాజీ ఉపసర్పంచ్ మాదాల చిన్నవెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, పార్టీ శాఖ సభ్యులు, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**

స్థానిక చౌరస్తాలో ఆదివారం కార్మిక ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మాత్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సందడి చేశారు.జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా అందించిన కేక్‌ను కట్ చేసి, అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ప్రజల మధ్య సేవాభావంతో పనిచేసే నేతగా వివేక్ వెంకటస్వామి గారి సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించారు.తరువాత జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి, పి. మల్లికార్జున్ అతిథులుగా పాల్గొని నేతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, కలువల సంజీవ్, బాబు, దీపక్, ఎరుకల కిషోర్, కామ విజయ్, జావీద్, శ్యామ్, టీ. మధు, తాని శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ...




# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ



**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆదివారం ఖమ్మం అడిషనల్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ సందర్శించారు. నేలకొండపల్లి, కోనాయిగూడెం, రాజేశ్వరపురం తదితర ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆమె సందర్శించి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఎన్నికల అధికారులను ఆదేశించారు. అడిషనల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ వెంట నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్. శివ తదితరులు పాల్గొన్నారు.అడిషనల్ డీసీపీ తనీఖీలు...మండలం లోని ముజ్జుగూడెం, నేలకొండపల్లి నామినేషన్ కేంద్రాలను ఖమ్మం అడిషనల్ డీసీపీ (లాఅండ్ఆర్డర్ ) ప్రసాదరావు తనీఖీ చేశారు. ఎన్నికల సిబ్బందితో ఆయన మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంచీనయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియామళి ని తప్పకుండా పాటించాలని చెప్పారు.

# తొలి రోజు సర్పంచ్ పదవికి మూడు, వార్డులకు నాలుగు నామినేషన్ లు దాఖలు



**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడత ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ ల ప్రక్రియ ఆదివారం నేలకొండపల్లి మండలంలో ప్రారంభమైంది. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు, 300 వార్డులకు గాను నామినేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. మొత్తం 10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. తొలి రోజు అయిన ఆదివారం ఆరెగూడెం1, మండ్రాజుపల్లి1, కొంగర 1 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు నామినేషన్ లను అభ్యర్థులు దాఖలు చేశారు. అదే విధంగా, కొంగర పంచాయతీలో నాలుగు వార్డులకు నామినేషన్ లు వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు ఎన్నికల అధికారులు చేశారు. నామినేషన్ ప్రక్రియను నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్ శివలు పరిశీలించారు.



# కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు

**సర్పంచ్ అభ్యర్ధిత్వంపై విభేదాలు**

**సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు గిరిజనులకేనా..**

**పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు ఏది..?**

**ఏకపక్ష నిర్ణయం పార్టీకి నష్టమే**

**ప్రచారానికి దూరంగా నేతలు కార్యకర్తలు**

**పక్కపార్టీ పైపు చూపు**

**మిశ్రమ ఫలితాలు చవిచూడనున్న హస్తం పార్టీ**



**చర్ల,నవంబర్ 30,( ప్రభాతవార్త )**

గ్రామ పంచాయతీ పోరులో హస్తం పార్టీలో వర్గ విభేదాలు మరోసారి బహిర్గతం అయ్యాయి. సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులు ఒక వర్గానికి చెందిన నాయకులు సూచించిన వారికి సీట్లు కేటాయించడంతో మిగిలిన నాయకుల్లో కార్యకర్తల్లో అసహనం కట్టెలు తెంచుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ ఎస్ సిపిఎం పార్టీల నుండి వలస వచ్చిన సీనియర్ కేడర్ నాయకులకు ఎప్పటి నుండో పార్టీనే అంటిపెట్టుకొని పనిచేస్తున్న నాయకుల మద్య సర్పంచ్ వార్డు సభ్యుల సీట్ల కేటాయింపులో వచ్చిన అభిప్రాయ విభేదాలు ఆ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కష్టతరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఒక వర్గం చూసించిన వారికే సర్పంచ్ వార్డు సభ్యులను కేటాయించడం ఎంత వరకు కరెక్టు అని కాంగ్రెస్ నాయకత్వంపై పెదవి విరిచారు.ఇన్నాళ్లు పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఎన్నికల తర్వాత పార్టీలోని వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి వారు సూచించిన వారికే వార్డు సభ్యుల అభ్యర్ధులను కేటాయించడంలో ఆంతర్యం ఏమిటో అర్ధంకాని విషయం..ఎన్నికల్లో అర్ధిక బలాన్ని ప్రమాణికంగా చేసుకొని సభ్యుల కేటాయింపు జరిదిందని కొంద మంది ఆరోపిస్తుండగా కేవలం ఒకే ప్యానల్ వారికి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్ధితోపాటు వార్డు సభ్యులను కేటాయించడం పార్టీలో ఏం జరగుతుంది అని కార్యకర్తలు గందరగోళానికి గురైయ్యారు.

**సర్పంచ్ అభ్యర్ధిత్వంపై పెదవి విరుపు**

కాంగ్రెస్ పార్టీలో ఉన్న మూడు గ్రూపుల్లో రెండు గ్రూపుల వారు సూచించిన వారికి కాకుండా ఓ గ్రూపు సభ్యులు సూచించిన వారికి సర్పంచ్ సీటు కేటాయించడంతోపాటు వార్డు సభ్యులను అధికంగా గెలిస్తే ఉప సర్పంచ్ పదవి కూడా వారికే కేటాయించేలా ఒప్పందం జరగడంతో మిగిలిన రెండు గ్రూపు సభ్యులు పార్టీ సీనియర్ కేడర్ పై గుర్రుగా ఉన్నారు.స్ధానిక సంస్ధల ఎన్నికల్లో మేజర్ పంచాయతీ పదవి ఎస్టీ గిరిజన మహిళకు కేటాయించిన విషయం తెలిసిందే.అయితే ఉప సర్పంచ్ పదవి గిరిజనేతరులకు ఇవ్వాలని గత మూడురోజులగా చర్చోప చర్చలు జరిగాయి.మూడురోజుల అనంతరం నామినేషన్ల చివరిరోజు ఉప సర్పంచ్ పదవి గతంలో సర్పంచిగా పనిచేసిన కాపుల కృష్ణ కే ఇవ్వాలని బీష్మించారు. ఉప సర్పంచ్ పదివి హామీ ఇస్తేనే తమ ప్యానెల్ సర్పంచ్ అభ్యర్ధితో సహ వార్డుసభ్యులు పోటీలో ఉంటారని లేదంటే మాకు పార్టీతో ఎటువంటి సంభందం లేదని ఎన్నికలకు దూరంగా ఉంటామని హుకుం జారీచేసారు. మా ప్యానల్ సభ్యుల గెలుపుకోసం అవసరం అయ్యే నగదును మీమే ఖర్చుచేస్తామని పార్టీ సమావేశంలో వెల్లడించారు. ఎన్నికల్లో అధికశాతం డబ్బు ప్రభావం చేస్తుందని డబ్బులు ఖర్చు చేసేవారికే పదవులు అంటూ పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు అనడంతో కేడర్ ఆయోమయానికి గురైంది.ఎట్టికేలకు తాము అనుకున్నది సాధించిన పరుచూరి వర్గం సర్పంచ్ వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలుచేసారు.

**ఏకపక్ష నిర్ణయం పార్టీకి నష్టమే..**

స్ధానిక సంస్ధలు ( పంచాయతీ) ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యుల పదవులు ఆశించి బంగపడ్డ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని నిర్ణయానికి వచ్చినట్లు బహిరంగ చర్చలు జరుగుతున్నాయి. నలుగురు కేడర్ కూర్చొని ఇదే విషయంపై చర్చలు జరుపుతున్నారు.గతంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ గా భాధ్యతలు నిర్వహించి మళ్లీ ఉప సర్పంచ్ కావాలని పట్టుబడ్డటం వెనుక ఆంతర్యం ఏమిటి అని గుసగుసలు వినిపిస్తున్నాయి.గత పదవి సమయంలో పంచాయతీని అడ్డం పెట్టుకొని ఆర్ధికంగా ఎదిగిన వ్యక్తి కావడం వలనే పదవి కోరుతున్నాడని కాంగ్రెస్ కేడర్లో బహిరంగ ఆరోపిస్తున్నారు.ఇతర పార్టీ నుండి వలస వచ్చిన వారికి ప్రధాన్యతపై ఇవ్వడంపై ఆపార్టీ సీనియర్ నాయకుడు నల్లపు దుర్గా ప్రసాద్ పై వ్యతిరేఖత వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ అభ్యర్ధిగా బిఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ నాయకుడి భార్యను నిలబెట్టాలని భావించినా అందుకు ఆ నాయకుడు అడ్డు తగలటంతో ఆయనపై గుర్రుగా ఉన్నారు.ఎంఎల్ ఏ వర్గానికి చెందిన నాయకులు సైతం ఇదే విషయంపై వ్యతిరేఖత కనబరుస్తూ మేజర్ ప్రచారానికి దూరంగా ఉండాలని నిర్ణయానికి వచ్చారు.

**మేజర్ ప్రచారానికి దూరంగా నేతలు..**

మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్ధి వార్డు సభ్యుల ప్రచారానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ముఖ్యనేతలు నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

అన్ని పంచాయితీలలో దాదాపు ఏకాభిప్రాయం కుదిరినా ముఖ్యంగా మేజర్ పంచాయతి లింగాపురం పంచాయితీలలో వర్గ విభేదాలు బయటపడ్డాయి.ఆయా పంచాయతీలలో ఏకాభిప్రాయం రానందున ప్రచారానికి దూరంగా ఉండాలని నిర్ణయానికి వచ్చునట్లు సమాచారం.

**పక్క పార్టీవైపు చూపు..**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా తాము సూచించిన వారికి కాకుండా వేరే వారికి కేటాయించడంతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ది గెలుపుకోసం తెరవెనుక ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ చెందిన కొందరు నాయకులు నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.ఇప్పటికే ఆదిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసారు.పంచాయతీ ఎన్నికల సమయంలో సీట్ల సర్దుబాటు విషయంలో వచ్చిన విభేదాలు ఆ పార్టీ ఎన్నికల్లో గడ్డు పరిస్ధితిని ఎదుర్కొవాల్సి వస్తుందా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.నేటి నుండి ప్రచార పర్వం మొదలౌతుండటంతో నాయకుల చూపు ఎటువైపు వెళ్తుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పల్లెల్లో ఎన్నికల వేళ "ఏకగ్రీవం మాట"..

**ఏకతాటిపై నిలిచేందుకు ముమ్మర కసరత్తు..**

**చిన్న గ్రామాల్లోనూ పోటీ కోసమే పట్టు..**

**కొలిక్కిరాని నేతల సమావేశాలు, సమాలోచనలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 30**



గ్రామ పంచాయతీయలకు ఎప్పుడో రెండేళ్ల క్రితం జరగాల్సి న ఎన్నికలు.. జనం ఇన్నేళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నారు.. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో పాలకమండలి లేక పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. ప్రత్యేక అధికారుల పాలన ఇంతకాలం నుంచి కొనసాగుతోంది. పల్లెల్లో కనీసం చెత్తాచెదారం తీయకపోగా, రాత్రివేళ వీధి దీపాలు వెలిగిన పాపాన కూడా పోలేదు. ఎట్టకేలకు గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో పల్లె జనంలో కొంత ఉత్సా హం కనిపించింది. మూడు విడతలుగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా మూడవ విడుత డిసెంబర్ 17న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పోలింగ్ జరగనుంది. దీంతో మారుమూల పల్లెల్లో సైతం పంచాయితీల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్నటి దాకా స్తబ్ధుగా ఉన్న రాజకీయ పార్టీలు సైతం పల్లెలపై పట్టు కోసం కసరత్తు ముమ్మరం చేశాయి. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పల్లెల్లో తమకు బలమున్నచోట సిపిఎం, సిపిఐ, బిజెపి, ఎంఎల్ పార్టీలు సైతం తమ సత్తా చాటెందుకు రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాయి. ఇదిలా ఉండగా గత రెండు రోజులుగా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏకగ్రీవం మాట వినిపిస్తోంది. సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు చిన్న గ్రామ పంచాయతీల్లో సైతం దాదాపు పది లక్షల వరకు ఖర్చు చేయాల్సి న వస్తుండడంతో ఏకిగ్రీవం మాటకు విలువ పెరుగుతోంది. ఇందుకోసం ఆయా గ్రామాల్లో నాయకులతో పాటు గ్రామ పెద్దలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సా హం చూపుతున్న వ్యక్తులతో అందరూ కలిసి సమావేశాలు, సంప్రదింపులు చేస్తున్నారు. అంతా ఒకే మాట మీద ఉండి ఏకగ్రీవం ద్వారా వృధా ఖర్చు లేకుండా గ్రామ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుందాం అంటూ నిర్వహిస్తున్న సమావేశాలు కొలిక్కి రావడం లేదు. తక్కువ జనాభా, తక్కువ ఓటర్లు ఉన్న చిన్న గ్రామాల్లో సైతం ఆశావహులు సర్పంచ్ పదవుల కోసం పోటీ చేసేందుకే పట్టు పడుతున్నారు. చింతలతండా, సాయిరాం తండా, నల్లబండబోడు, బోజ్యాతండా, గురవాగుతండా, వినోబానగర్, గుండెపుడి, వెంగన్నపాలెం పలు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం కోసం నాయకులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. కానీ సర్పంచ్ పదవిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు అన్ని గ్రామాల్లో పోటీ చేయాలనే నిర్ణయించుకోవడం ఆసక్తికరంగా మారుతుంది. ఇదిలా ఉండగా పాపకొల్లు, బేతాళపాడు, పడమట నరసాపురం, కాకర్ల ఎక్కువ ఓటర్లు ఉన్న గ్రామ పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతుండటం ఆ పార్టీకి తలనొప్పిగా మారే పరిస్థితి ఏర్పడింది. నామినేషన్ల దాఖలు సమయం నాటికి గ్రామపంచాయతీ ఎన్నికలు పల్లె రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించే అవకాశం కనిపిస్తుంది.

## ఎన్నికల నామినేషన్, స్క్రూటినీ ప్రక్రియ పరిశీలించిన ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య

**కొత్తగూడెం, నవంబర్ 30 ప్రభాతవార్త:**



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్, స్క్రూటినీ ప్రక్రియల పారదర్శక నిర్వహణను సమీక్షి ంచేందుకు ఎలక్షన్ ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్ లావణ్య ఆదివారం పలుమండలాల్లో పర్యటించారు. చంద్రుగొండ మండల పరిధిలోని రావికంపాడు, చంద్రుగొండ, దామరాచర్ల, గానుగపాడు గ్రామ పంచాయతీలతో పాటు చూంచుపల్లి మండలం పరిధిలోని విద్యానగర్ కాలనీ, 3 క్లైన్, 4 క్లైన్ గ్రామపంచాయతీలలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసం హరణ, ధృవీకరణ, దస్త్రాల పరిశీల న వంటి కార్యక్రమాలు ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతున్నాయా అనే అంశాలను ఆమె అధికారులు ద్వారా వివరంగా తెలుసుకున్నారు. అనంతరం, భూర్గంపహాడ్ మండలం పరిధిలోని మొరంపల్లి బంజార, భూర్గంపహాడ్, నాగినేని ప్రోలు గ్రామపంచాయతీలలో నిర్వహించిన స్క్రూటినీ ప్రక్రియను కూడా పరిశీలించి, ఎన్నికల సంబంధిత నిబంధనలు, షెడ్యూల్ ప్రకారం విధులు ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓలు, ఎంపీవోలు, ఎన్నికల బృంద సభ్యులు పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఉభయ జిల్లాల జుట్టు సిద్ధం

**రుద్రంపూర్లో జట్టు ఎంపికలు...**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:**

డిసెంబర్ 8, 9 తేదీ లలో అదిలాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు జిల్లా జట్టును ఎంపికలను రుద్రంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ లో ఎంపికలు నిర్వహించారు. ఈ వివరాలను ఉభయ జిల్లాల స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి హనుమంత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రూప్ 1 లో సాయి శ్రీ వత్స వ్, ఆశిష్ వోల్స న్, చైతన్య, గ్రూప్ 2లో భగవత్,శశిరామ్, అధ్యాన్ సాయి తేజా, గ్రూప్ 3 లో మోక్ష, ప్రతీక్ సింగ్, భవిష్, సాయి శ్రీధవ్, వెంకట రేశ్వంత్, గర్ల్స్ గ్రూప్ 3 లో దీడివ్య సాయి, ఝాన్విక లు సెలెక్ట్ అయ్యారు. వీరిని స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీ ్మనరసింహా, ట్రెజరర్ పోస్ నెట్, కోచ్ లు సంధ్యారాణి, శ్యాముల్ సామంత్, కమిటీ మెంబర్ రాంబాబు, నరహరి రాజు అభినందించారు.

# వామ్మో...సర్పంచ్..! పోటీకి ససేమిరా అంటున్న మాజీ సర్పంచులు.



**గ్రామాలలో పోటీకి ఆసక్తి చూపని యువకులు.**

**పోటీ చేయొద్దని వారిస్తున్న కుటుంబీకులు.**

**సర్పంచ్ ఎన్నికల ఖర్చు రూ. లక్షలలోనే.**

**బయట అప్పులు చేసి కట్టలేక లబోదిబో మంటున్న మాజీ సర్పంచులు**

. ఏన్కూరు, నవంబర్ 30, ప్రభాత వార్త :

ఒకప్పుడు గ్రామ రాజకీయాలు..ఎంతో హుందాగా ఉండేవి.గ్రామ సర్పంచ్ అంటే.. గౌరవంగా ఉండేది.ప్రజల అవసరాల పరమావధిగా..నీతి నిజాయితీతో గ్రామ పాలన జరిగేది.మంచి అభ్యర్థిని చూసి..ఎన్నుకునే సంప్రదాయం ఉండేది.సాదాసీదాగా ఎన్నికలు జరిగేవి.హంగు ఆర్భాటాలు ఉండేవి కాదు. సర్పంచ్ ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రమేయం దూరం నుంచి ఉండేది.అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీలు పట్టించుకునేది కాదు.ఓట్ల కోసం తాయిలాలు ఉండేవి కాదు.ఇలా గ్రామాలలో స్వచ్ఛమైన పారదర్శకమైన రాజకీయాలు జరిగేవి. నేడు పరిస్థితులు తారు మారయ్యాయి.గ్రామాలలో రాజకీయం రంకెలేస్తుంది.రాజకీయ పార్టీలు తమ ఆధిపత్యం కోసం గ్రామాలలో చిచ్చు రేపుతున్నాయి.ప్రశాంత మైన పల్లెల్లో మంటలు పుట్టిస్తున్నాయి.పదవుల కోసం ఎంతకైనా పోరాడుతున్నారు.ఖర్చుకు వెనుకాడడం లేదు.బయట నుంచి అప్పులు చేసి కొంప కొల్లేరు చేసుకుంటున్నారు..ఆధిపత్య ధోరణి ఆర్థిక కష్టాలని తెచ్చిపెడుతుంది.ఐదేళ్ల పదవి కోసం..ఆస్తులు అమ్ముకునే స్థాయికి చేరుకుంటున్నారు.ఇలా దాదాపు గత పదిహేను ఏళ్లుగా..పల్లె రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి.గ్రామానికి ప్రథమ పౌరునిగా దక్కాల్సిన గౌర వం..రాజకీయ కొట్లాటలతో దిగజారిపోతుంది.ఇటీవల పదవి వ్యామోహము పెరిగిపోయింది.సర్పంచ్ పదవి కోసం రూ.లక్షల్లో ఖర్చు పెడుతున్నారు.మేజ ర్ గ్రామపంచాయతీలలో రూ.కోటి రూపాయలు వరకు ఖర్చు చేస్తున్నారు. గత ఎన్నికల వరకు ఉన్న ట్రెండ్ కాస్త మారినట్లు కనిపిస్తుంది.కాస్ట్లీ ఎలక్షన్ కావడంతో పోటీచేయడానికి భయపడుతున్నారు.

పోటీలో దిగితే అప్పుల పాలే...! గత పర్యాయం సర్పంచిగా పోటీ చేసి గెలుపొందిన అనేక మంది అప్పుల పా లయ్యారు.నేటికీ అప్పుల ఊబిలో నుంచి ఇంకా తీరుకోవడం లేదు.సర్పంచ్ గా గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నిధులురాక..బయట నుంచి తెచ్చి న అప్పులకు వడ్డీలు తోడై ఆగాధనలో కూరుకు పోయారు.జిల్లా వ్యాప్తంగా మాజీ సర్పంచులు కొందరు అప్పులు తీర్చలేక ప్రైవేటుగా పనులలో అష్ట క ష్టాలు పడుతూ లబోదిబోమంటున్నారు.ఇలా 80 శాతం పైగా మాజీ సర్పం చులు ఆర్థికంగా నష్టపోయిన వారే.దీంతో మాజీ సర్పంచులు ఈసారి ఎన్నిక లలో పోటీకి దూరంగానే ఉంటున్నారు.రిజర్వేషన్ లు కొంతమందికి కలిసి వ చ్చినప్పటికీ పాత అప్పులు ఒకవైపు..ప్రభుత్వ సహకారం లేకపోవడం మరో వైపుతో..ఇక సర్పంచ్ పదవి వద్దు బాబు..అంటూ నిట్టూర్పు నిడుస్తున్నారు. కుటుంబ సభ్యులు కూడా సర్పంచ్ పదవికి పోటీ చేయవద్దని ఒత్తిడి వారిపై తెస్తున్నారు.దీంతో మాజీ సర్పంచులు దాదాపు ఎక్కువ మంది రాజకీయాలకు స్వస్తి చెప్పి సొంత పనుల్లో పడిపోతున్నారు.సర్పంచ్ ఎన్నికలలో రూ.లక్షలలో ఖర్చు.. సర్పంచ్ ఎన్నికలు అంటే ఆషామాషి కాదు.రాజకీయ పార్టీలు తమ అస్తిత్వం కోసం గ్రామాలలోని అమాయకులను బలి పశువులుగా నిలబడుతున్నాయి. తమ మద్దతు ఉంటుందంటూ చెబుతూనే రూ.లక్షలుఖర్చు చేయిస్తున్నాయి. ఇలాంటి రాజకీయ గుర్తులు లేకుండా..పార్టీల బీఫాంలో లేకుండా స్వతంత్రు లుగా అభ్యర్థులు పోటీ చేస్తారు.తెర వెనక మాత్రం తమ పార్టీ అభ్యర్థి అం టూ ప్రచారాలు చేసుకుంటారు.రంగంలో దిగాక ఇక గెలుపు కోసం అప్పులు చేసి ఖర్చు చేస్తారు.అతి చిన్న గ్రామంలో కూడా రూ.20 లక్షల నుంచి రూ.4 0 లక్షలు వర కు ఖర్చు చేస్తున్నారంటే.. ఎన్నికలు ఎంత కాస్ట్లీగా మారాయో స్పష్టమవుతుంది.ఇక పెద్ద మేజర్ గ్రామపంచాయతీలో రూ.కోటి రూపాయలకు పైగా వరకు ఖర్చు చేస్తున్నారని సమాచారం.వచ్చే ఆదాయం ఏమీ లేనప్పటికీ..తమ ఆర్భాటాలను ప్రదర్శించుకునేందుకు భారీ ఖర్చులు చేసి కుదేలు అవుతున్నారు.ఒక్కసారి గెలుపొందిన సర్పంచ్..మరోసారి గెలుపొందడం అనేది అరుదుగా జరుగుతుంది.సర్పంచ్ పదవి కాలం పూర్తయిన తర్వాత ఏరాజకీయ పార్టీ కూడా ప్రాధాన్యత ఇవ్వదు.అలాంటి పదవి కోసం డబ్బులు కుమ్మరిస్తున్నారు.ఇది ఇలా ఉంటే సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత గ్రామంలో తమ హోదా చూపించుకునేందుకు రూ.లక్షల్లో విలువైన కారు కొనడము..రోజు విందు వినోదాలు..ఇలా లెక్కలేని ఖర్చులతో ఐదేళ్లలో లేవలేని స్థి తిలో అప్పులు పెరిగిపోతుంటాయి.గ్రామాలలో ఇలా సర్పంచులుగా పోటీ చే సి నేడు పని పాట లేకుండా ఆర్థికంగా నష్టపోయిన వారిని చూసి..యువత కూడా పోటీకి ముందుగా రావడం లేదు. ఖర్చులపై నియంత్రణ రేఖ గీసిన ఎ న్నికల కమిషన్ ఆవైపు దృష్టి పెట్టడం లేదు.అభ్యర్థులు చూపే కాకి లెక్కలే ని జమని నమ్మేస్తుందని తెలుస్తోంది.ప్రజలలో చైతన్యం వస్తేనే..మళ్లీ అలనాటి స్ఫూర్తినిచ్చే రోజులు వచ్చేది..భావితరాల తలరాత మారేది..ఓటు కోసం ఇ చ్చే నోటు కోసం ఆశపడడం మానేసి..నీతి నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకుం టేనే గ్రామాలలో సామరస్యం..సత్ఫలితాలు వెల్లివిరుస్తుంటాయి.ఓటును అమ్ముకోకుండా..నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఓటర్లుగా మీదే.

# గుట్టలో నేడు అయ్యప్ప స్వాముల మహా గిరి ప్రదక్షిణ

**30 వేల మంది అయ్యప్పలు పాల్గొంటారని అంచనా .. యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ .. భారీ ఏర్పాట్లు చేస్తున్న యాదగిరిగుట్ట దేవస్థానం .. పలుచోట్ల అయ్యప్పల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు**

యాదగిరిగుట్ట, నవంబర్ 30 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల కొంగుబంగారంగా యాదగిరిగుట్టలో స్వయంభువుగా కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కొండ చుట్టూ సోమవారం ప్రత్యేకంగా అయ్యప్ప స్వాములు తండోపతండాలుగా సామూహిక గిరి ప్రదక్షణ చేయనున్నారు. యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహా గిరి ప్రదక్షణకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 20 నుంచి 30 వేల మంది అయ్యప్ప స్వాములు గిరిప్రదక్షిణలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. కొండ దిగువన వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేకంగా ఉదయం ఐదు గంటలకు పూజలు చేసిన అనంతరం గిరి ప్రదక్షిణ ప్రారంభం అవుతుంది. రెండున్నర కిలోమీటర్ల గిరి ప్రదక్షణ అనంతరం మెట్ల ద్వారం గుండా అయ్యప్పలు తండోపతండాలుగా కొండపైకి చేరుకుంటారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రత్యేకంగా అయ్యప్ప లకు శ్రీ స్వామి వారి గర్భాలయ దర్శనం చేయించనున్నారు. శ్రీ స్వామివారి లడ్డు ప్రసాదం అయ్యప్పలకు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా అన్నదానం ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. భారీ ఏర్పాట్లలో పోలీసు, ట్రాఫిక్ విభాగం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేయడం సాధారణంగా మారింది. అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రత్యేక గిరిప్రదక్షిణలో గురుస్వామి బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ స్వామి పాల్గొంటున్నారు. వాహన పార్కింగ్ స్థలాలు ఇవే హైదరాబాద్ ,వరంగల్ వయా రాయగిరి నుండి వచ్చే వాహనాలు పార్కింగ్ ప్రదేశాలు.. ద్విచక్ర వాహనాలకు : 1)ప్రైమరీ స్కూల్ ,లక్ష్మీ టాకీస్(గుట్ట ఫ్లైఓవర్ పక్కన) 2) ఆర్టీసీ బస్టాండ్ లోపల 3) ఆర్టీసీ డిపో ఎదురుగా 4) నల్లచెరువు కెనాల్ పక్కన త్రి, ఫోర్ వీలర్ పార్కింగ్ స్థలాలు.1) టెంపుల్ పార్కింగ్ (ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా) 2) లక్ష్మీ నరసింహ టాకీస్ గ్రౌండ్ (నల్లచెరువు పక్కన) 3) హెచ్ పి పెట్రోల్ బంక్ వెను క4)ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ కీసర ,తుర్కపల్లి ,గజ్వేల్ వయా మల్లాపూర్ గుండా వచ్చే వాహనాలు, తులసి కాటేజ్ కాంప్లెక్స్, గౌడ సత్రం రాజాపేట ,ఆలేరు వయా వంగపల్లి గుండా వచ్చే వాహనాల పార్కింగ్ ప్రెసిడెన్షియల్ షూట్ గుండా హెలిప్యాడ్, గోశాల వరకు పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది.ప్రత్యేక గమనిక. 1) యాదాద్రి జిల్లా అయ్యప్ప స్వాములకు విజ్ఞప్తి. ఆంధ్ర తెలంగాణ నుండి వచ్చే అయ్యప్ప భక్తులకు పార్కింగ్ , గిరి ప్రదక్షిణ, దర్శనానికి మొదటి ప్రాధాన్యమిచ్చి వచ్చిన అయ్యప్ప అతిధులకు క్షేమంగా పంపించే బాధ్యత తీసుకోగలరు. యాదాద్రి జిల్లా అయ్యప్ప భక్తులు వాలంటీర్ గా పనిచేయగలరు. 2)అయ్యప్ప భక్తులందరూ పోలీసులకు సహకరించినట్లయితే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుంది. అయ్యప్ప సేవ సమితి విజ్ఞప్తి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 30 వేల మంది అయ్యప్ప భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన నున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా వచ్చే అయ్యప్పలు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలో వాహనాలను నిలిపివేయాలని.. సంపూర్ణంగా ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రక్షణ కొనసాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల అనిల్ కుమార్, ర్యాకల రాజు విజ్ఞప్తి చేశారు.

## బంగారిగడ్డ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక..

చండూరు రూరల్,30నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోగల బంగారుగడ్డ గ్రామ సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి మహమ్మద్ సమీర ఖాసింను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.73లక్షల రూపాయలకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## మండలంలో 1 సర్పంచ్, 9 వార్డు సభ్యుల నామినేషన్లు తిరస్కరణ

తుర్కపల్లి ,నవంబర్ 30 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలంలో 1 సర్పంచ్, 9 వార్డు సభ్యుల నామినేషన్లను తిరస్కరించినట్లు మండల ఎన్నికల అధికారి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ వేల్పుపల్లి గ్రామ సర్పంచ్ నామినేషన్ను, గంధ మల్ల నాలుగో వార్డులో రెండు నామినేషన్లు, పల్లెపహాడ్ ఐదో వార్డులో ఒక్క నామినేషన్, తిరుమలాపురం ఒకటో వార్డులో ఒక్క నామినేషన్, గోపాల్పూర్ ఐదో వార్డ్ లో ఒక్క నామినేషన్, చొక్లా తండా ఆరో వార్డులో ఒక నామినేషన్, పెద్దతండ 5వ వార్డులో ఒక నామినేషన్, ధర్మారం మూడో వార్డులో ఒక నామినేషన్, చిన్న లక్ష్మాపూర్ మూడో వార్డులో ఒక నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారు

## మంత్రి తుమ్మలను కలిసిన తాటి

దమ్మపేట నవంబర్ 30 ప్రభాతవార్త :

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుని గండుగులపల్లి లోని తుమ్మల నివాసంలో ఆదివారం కలిశారు.ఆయన నియోజకవర్గంలో సమస్యలను, ఐదు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. తాటి విజ్ఞప్తిపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారని తాటి అన్నారు.

## పెద్దవూరలో మొదటి రోజు 17 నామినేషన్లు

పెద్దవూర,నవంబర్ 30 ప్రభాత వా ర్త

మండలంలో సర్పంచ్ పదవులకు మెదటి రోజు ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నామినేషన్లు దాఖలు చేశారు. 28 గ్రామ పంచాయితీలకు గాను 17 మంది సర్పంచ్ పదవులకు, 244 వార్డు పదవులకుగాను 24 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతో జనసేన పొత్తు

దమ్మపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో జనసేన పార్టీ కలిసి పోటీ చేస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ తెలియజేశారు. జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే ప్రతిపక్ష పార్టీకి అవకాశం కల్పించినట్టు అవుతుం దని, అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తో కలిసి ఓటు బ్యాంకు చీలకుండా పొత్తు లో వెళుతున్నామని తెలియజేశారు. జనసేన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ సహకారంతో కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.